# పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి


2లో...

జిల్లా కలెక్టర్ తేజస్‌నంద్ లాల్ పవార్



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
పారిశుదన్యం పనులు సక్ర మంగా నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాల యంలో కలెక్టర్ జడ్పీ సీఈఓ అప్పా రావుతో కలిసి ఎంపిడిఓ, ఎంపీఓలతో సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పంచాయతీ


నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 25, ఆగష్టు 2024 | 16 పేజీలు





- సరిపడ లేని ఫాగింగ్ యంత్రాలు
- జ్వరాల బారిన పడుతున్న జనం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1740 గ్రామపంచాయతీలు, 19 మున్సిపాలిటీలు
- సరిపడ ఫాగింగ్ యంత్రాల మంజూరుకు ప్రభుత్వానికి వినతి

8లో...

# దోమల స్వైర.... విహారం



**ప్రభాతవార్త, సూర్యాపేట:**
రోజురోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. గ్రామాల్లో, పట్టణాల్లో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. దోమ కాటుకు ప్రజలు జ్వరాలు బారిన పడుతున్నారు. అధికారులు దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నప్పటికీ అదుపులోకి రావడం లేదు. దోమల నివారణ మందులను పిచికారి చేస్తున్నారు. అయినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. డెంగ్యూ, మలేరియా తదితర వైరల్ జ్వరాలు సోకుతున్నాయి. ఆసుపత్రులు పేషంట్లతో నిండిపోతున్నాయి. ఒకవైపు ప్రభుత్వ, మరోవైపు ప్రైవేటు ఆసుపత్రులు జ్వరాల బారిన పడిన పేషంట్లతో దర్శనమిస్తున్నాయి. దోమకాటు కారణంగా జ్వరాలు సోకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించి పరీక్షలు చేస్తున్నారు. ఉచితంగా మందులను అందజేస్తున్నారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచిస్తున్నారు. మురుగు కాలువలను శుభ్రం చేపిస్తూ బ్లీచింగన పౌడర్ చల్లుతున్నారు. ఎన్ని రకాల చర్యలు తీసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో దోమల నివారణ జరగకపోవడంతో ప్రజలు



# ప్రతిభకు ప్రోత్సాహం.. జాతీయ ఉపకార వేతనం



- విద్యార్థులకు వరం, జాతీయ ఉపకారం
- నవంబర్ 24న జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న పరీక్ష
- ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతియేటా రూ.12వేలు ఉపకారం
- ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదివే 8వ తరగతి విద్యార్థులకు అవకాశం
- సెప్టెంబర్ 11వరకు దరఖాస్తుకు చివరి గడువు

2లో..

**చిట్యాల రూరల్, ప్రభాతవార్త:**
చదువుకోవాలనే కోరిక ఉన్నా ఆర్థిక స్తోమత సరిగ్గా లేక ఎంతో మంది విద్యార్థులు తమ చదువులను మధ్యలోనే ఆపేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. దీంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో మానేయకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా చేయూతనిస్తోంది. ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించేందుకు కేంద్రం ఉపకార వేతనాల రూపంలో అండగా ఉంటోంది. నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్) పేరుతో పాఠశాల స్థాయిలోని మాధ్యమిక విద్యతోపాటు ఉన్నత చదువులు చదివే వరకు ఉపకార వేతనాలు అందిస్తోంది. వీటిని అందిపుచ్చుకొని ఉన్నత విద్యను అభ్యసిస్తూ ముందుకు సాగుతున్నారు. అవగాహన లేమి, ప్రచారలోపం,



# చిన్న తరహా లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుకూలం



- చౌటపల్లిలో వేణుగోపాలస్వామి దేవాలయ రాజగోపురం నిర్మాణానికి శంకుస్థాపన
- రఘునాథపాలెంలో పీపసిఎస్ గోడౌన్ ప్రారంభోత్సవం

8లో...

**మఠంపల్లి ఆగష్టు 24 ప్రభాతవార్త**
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అనుకూల ప్రభుత్వమని, చిన్న తరహా లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం సాను కూలంగా ఉందని, చౌటపల్లి చెరువుకు లిఫ్ట్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని భారీ నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని చౌటపల్లిలో వేణు గోపాలస్వామి దేవాలయ రాజగోపురం నిర్మాణానికి ప్రభుత్వం నుండి మంజూరైన రూ.40 లక్షల నిధులతో ఆయన శంకుస్థాపన చేశారు.అనంతరం రఘునాథ పాలెంలో పిఏసిఎస్ గోడౌన్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత

# ప్రతిభకు ప్రోత్సాహం, జాతీయ ఉపకార వేతనం

మొదటి పేజి తరువాయి

ఉపాధ్యా యులు నిరాసక్తతే దీనికి కారణం కావొచ్చని పలువురు చెబుతున్నారు. ఈ సారైనా పాఠశాలల నిర్వాహకులు ఎక్కువ మందితో ఆన్‌లైన్ దరఖాస్తులు చేయించాలి. ఇందుకు సెప్టెంబర్ 11వరకు వెసులుబాటు ఉంది. నవంబర్ 24న జిల్లా కేంద్రంలో ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 12.30 వరకు ఈ పరీక్షకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు, పరీక్ష విధానం, అర్హతలపై ప్రభాతవార్త కథనం. చిట్యాల మండలంలోని 11 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 2375 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 7వ తరగతి ఉత్తీర్ణులై ప్రస్తుత ఏడాది 8వ తరగతి చదువుతున్న వారికి ఎన్ఎంఎంఎస్ ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నారు. దీనికి మండలం నుంచి ఏటా కొంత మంది విద్యార్థులే హాజరవుతున్నారు. రాసిన కొద్దిమందిలోనే నేరడ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు జిల్లా స్థాయిలో మొదటి, ద్వితీయ ర్యాంకులు సాధించారంటే వారి ప్రతిభను అర్థం చేసుకోవాలి. కానీ ఈ అవకాశాన్ని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవడం లేదు. ప్రస్తుతం మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు మొత్తం 394 మంది ఉండగా ఇందులో 234 మంది బాలురు, 160 మంది బాలికలు ఉన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ విద్యార్థుల్లో చైతన్యం కలిగించాలి. ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ఉపాధ్యాయులను ప్రోత్సహించాలి. ఈ విషయంలోమండలంలో కొన్ని పాఠశాలలు మాత్రం ఆదర్శంగా నిలుస్తున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థులను చైతన్యపరిచి ప్రతి విద్యార్థితో దరఖాస్తు చేయించి, సరైన శిక్షణ ఇస్తే వారి ఉన్నత చదువులకు ఆలంబనగా నిల్చినవారవుతారు.

**ప్రతి ఏటా రూ. 12వేలు....**

8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయస్థాయిలో ఈ పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధించి ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదో తరగతి నుంచి ఇంటర్మీడియేట్ పూర్తయ్యే వరకు ప్రతినెలకు రూ. వెయ్యి చొప్పున ఏడాదికి రూ. 12వేలు ఉపకారవేతనాన్ని అందిస్తారు. నాలుగేళ్ళలో విద్యార్థి ఉపకార వేతనం రూ. 48వేలు అందుకుంటారు. ఎంపికైన విద్యార్థులకు జాతీయ బ్యాంకులోని వారి ఖాతాల్లో ఏటా ఉపకార వేతనం జమ అవుతుంది. దీంతో నాలుగేళ్ళపాటు ఉపకారం అందుకుంటూ పేద, మధ్య తరగతి విద్యార్థులు ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంది.

**రాత పరీక్ష ఎలా ఉంటుందంటే.....**

దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు 3 గంటల పాటు రెండు ప్రశ్నపత్రాల ద్వారా పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఒక్కో విభాగంలో 90 మార్కులు చొప్పున రెండు విభాగాలలో మొత్తం 180 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక్కో మార్కు కేటాయిస్తారు. నెగిటివ్ మార్కులు ఉండవు.

**మెంటల్ ఎబిలిటి టెస్ట్ ( మ్యాట్)**

మొదటి విభాగంలో 90 మల్టిఫుల్ చాయిస్ ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో రీజనింగ్ ఎబిలిటిస్, సంఖ్యాశాస్త్రం, పదాల బిన్న పరీక్ష, నెంబరన అనాలజీ, ఆల్ఫాబెట్ అనాలజీ, కోడింగ్ డీకోడింగ్, వెన్ చిత్రాలు, మిర్రర్ ఇమేజ్, వాటర్ ఇమేజ్, తదితర అంశాలలో ప్రశ్నలు ఉంటా యి. ప్రతి ఏటా సామర్థ్య పరీక్షలో రెండు కొత్త అంశాలపైప్రశ్నలు ఉంటాయి. వీటిని విద్యార్థులు బాగా సాధన చేయాలి. తక్కువ సమయంలో ఎక్కువ మార్కులు స్కోర్ చేసుకునే అవకాశం ఇందులో ఉంటుంది. విద్యార్థులు చురుకుగా, సృజనాత్మకంగా ఆలోచిస్తే అది సాధ్యమవుతుంది.

**స్కాలర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (శాట్)**

రెండో విభాగంలో 7వ తరగతి సిలబస్, 8వ తరగతి సగం సిలబస్ పై ప్రశ్నలు అడుగుతారు. మొత్తం 90 మల్టిఫుల్ చాయిస్ ప్రశ్నలకు 90 మార్కులు ఉంటాయి. ఇందులో గణితం 20 మార్కులు, భౌతిక రసాయన, జీవశాస్త్రం కలిపి 30 మార్కులు, సాంఘిక శాస్త్రంలో 35 మార్కులు ఇస్తారు. పరీక్ష ఇంగ్లీష్, తెలుగుభాషల్లో బహుళైచిక (మల్టిఫుల్ చాయిస్) రూప ంలో ఉంటాయి.

**అర్హులు వీరే.....**

- ప్రభుత్వ,స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలలతోపాటు వసతి సదుపాయం లేకుండా ఆదర్శ పాఠశాలల్లో ప్రస్తుతం 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు.
- 7వ తరగతి ఫలితాలలో ఓసి, బిసిలు 55శాతం, ఎస్సీ, ఎస్టీలు 50శాతం మార్కులు లేదా దానికి సమానమైన గ్రేడ్ పొందితే చాలు.

తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ. 3.50లక్షల లోపు ఉండాలి.

**దరఖాస్తు విధానం.....**

ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. రాష్ట్రప్రభుత్వ సెంకడరీ ఎడ్యుకేషన్ బోర్డు వెబ్సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో విద్యార్థుల కుల, ఆదాయ ధ్రువపత్రాలు, ఫోటోలతో దరఖాస్తులను ఆయా స్కూళ్ళు సమర్పించాలి. అనంతరం ఆ దరఖాస్తుల ప్రింటవుట్లను, ధ్రువీకరణ పత్రాలను డిఈవోలకు పంపాలి. ప్రతి విద్యార్థికి పరీక్ష ఫీజు రూ.100 (ఎస్సీ, ఎస్టి విద్యార్థులకు రూ. 50) ఎస్‌బిఐ చలానా రూపంలో జతచేయాలి.

**ముఖ్యమైన తేదీలు....**

- సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసేందుకు చివరి తేది 11.09.2024
- దరఖాస్తు ఫారాలు, ధ్రువపత్రాలను డీఈఓ కార్యాలయంలో అందజేసేందుకు చివరి తేది 13.09.2024



**ఉన్నత చదువులకు అండగా ఎన్ఎంఎంఎస్**

**- పానుగోతు సైదానాయక్,ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి,చిట్యాల**

పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు జాతీయ ఉపకారంతో ప్రయోజనం కలు గుతుంది. విద్యార్థులు ప్రణాళికబద్దంగా చదివితే అర్హత సాధించవచ్చు. దీంతో ఉన్నత చదు వులకు అవకాశం ఉంటుంది. గణితం, సామాన్య, సాంఘిక శాస్త్రంలో వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలి. మానసిక సామా ర్థ్యానికి సంబంధించిన అంశాలను ప్రతిరోజు సాధన చేయాలి. గతంలోని పరీక్ష పేపర్లలో వచ్చిన ప్రశ్నలకు అనుగుణంగా సాధన చేస్తే మంచి ఫలితం ఉంటుంది. ఈ పరీక్ష వల్ల భవిష్యత్తులో రాసే పదవ తరగతిలో 10జిపిఏ సాధించేందుకు ఎంతగానో దోహదపడుతుంది.

## పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించాలి

మొదటి పేజి తరువాయి

కార్యదర్శులు బాధ్యత వహించాలని, గ్రామాలలో యాంటీ లార్వా స్ప్రే, పాగ్గింగ్ చేసే విధంగా చూడాలని ఎంపీఓ, ఎంపిడిఓలకు కలెక్టర్ సూచించారు. గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో, వార్డుల విభజనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఎల్‌పీఓ నారాయణ రెడ్డి, ఎంపీడీఓలు, ఎంపిఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ కార్యక్రమాలపై సమీక్షా

ప్రభాతవార్త, సూర్యాపేట:



సెర్ప్ శాఖ సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. సెర్ప్ స్థాపనలో తీసుకున్న రాజీలేని కోర్ సిద్ధాంతాల పట్ల ఎవరు నిర్లక్ష్యం చేయొద్దు, ప్రతి ఎస్‌హెచ్‌జీ సమా వేశాలు గ్రామ స్థాఇలో క్రమం తప్పకుండా నిర్వహించాలి, బ్యాంక్ లింకేజీ టార్గెట్స్‌ని వంద శాతం పూర్తి చేసీ, ఎన్‌పీఏ రికవారి 1 శాతం దిగువకు తగ్గించాలని, గ్రామ స్థాయిలో వినూత్నంగా మైక్రో ఎంటర్ ప్రైజెస్ యూనిట్లను ఏర్పాటు చేయాలని, తద్వారా ఎస్‌హెచ్ మహిళలకు అదనపు ఆదాయాలను అందిస్తూ పేదరికము నుండి బైటికి వచ్చేలా విజన్‌ను ప్లాన్ చేసుకోవాలని సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా లేదా ఇతరత్రా కార్యక్రమాలకు పపాల్పడితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఓ అప్పారావు, అన్ని మండలాల ఎంపీడీఓలు, డీపీఎంలు, ఏపీఎంలు, హెడ్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవా దృక్పథంతో వైద్య సేవలందించాలి

**- పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త

ఆస్ప త్రులకు వచ్చే రోగులకు లాభాపేక్ష ఆశించకుండా నామమాత్రపు రుసుములు తీసుకొని సేవా ధృక్పథంతో వైద్య సేవలు, సదుపాయాలు అందించాలని పౌర సరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం హుజూర్‌నగర్ పట్టణంలో ఏర్పాటు చేసిన శ్రీవిజయ మల్టీ కేర్ హాస్పటల్, శ్వేత మల్టీ కేర్ హాస్పటల్‌లను ప్రారంభించి మాట్లాడుతూ అభివృద్ధిలో ముందుకు వెళుతున్న హుజూర్‌నగర్‌లో ప్రైవేట్ మల్టీ కేర్ ఆస్పత్రులు కొత్తగా అందుబాలోకిరావడం వల్ల కొన్ని ప్రత్యేక చికిత్స ల కోసం ఖమ్మం, హైద్రాబాద్, విజయవాడలాంటి ప్రాంతాలకు వెళ్లకుండా ఇక్కడే వైద్య సేవలు లభిస్తుండటం సంతోషకరమన్నారు. వైద్యశాలలు నిర్వహిస్తున్న నిర్వాహకులు వైద్యం వ్యాపారం కోసం కాకుండా సేవ స్ఫూర్తితో పేద వర్గా లకు వైద్యం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అట్లూరి శ్వేత, సునీల్‌కుమార్ చౌదరి, డాక్టర్ నర్సి ంగ్ రంజిత్, స్వాతి జ్యోతి ర్మయి, మున్సి పల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి, నాయకులు అట్లూరి హరిబాబు, తన్నీరు మల్లికార్జున్, నర్సి ంగ్ వెంకటేశ్వర్లు, స్థానిక కౌన్సి లర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## గ్రామ శాఖల అధిష్టానం మేరకు మండల శాఖ ఎంపిక జరగాలి

మోటకొండూర్,ప్రభాతవార్త:



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధిష్టానం మేరకు అధిష్టాం ఎంపిక చేయాలని మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు అధిష్టానం మేరకు ఎంపిక చేశారు. మండల పరిధిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శనివారం మండల కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు వంగలప్లి మహేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల ఇప్పటివరకు విధులను నిర్వహించిన కానంరగెస్ పార్టీ అధ్యక్షులు యేల్లంల సంజీవరెడ్డి రాజీనామా చేయడంతో అధ్యక్ష పదవి ఖాళీ అయిన మండల పార్టీ అధ్యక్షల స్థానాన్ని మెజారిటీ గ్రామ శాఖల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించాలని సమావేశంలో పాల్గొన్న మెజారిటీ గ్రామ శాఖలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. గతంలో ప్రతిపక్ష పార్టీ హోదాలో ఉండి అధికార పార్టీని ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వెన్నుదండిగా ఉన్న సిరబోయిన మల్లేష్ యాదవ్‌ను మండల పార్టీ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నట్లు మండల పరిధిలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు లిఖితపూర్వకంగా తీర్మానం చేశారు. జిల్లా పార్టీ అధ్యక్షులు స్తానిక ప్రభుత్వ విఫ్ ఎమ్మెల్యే, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అందజేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ముఖ్య కార్యకర్తలుతోపాటు కాంగ్రెస్ పార్టీ వివిద గ్రామాల శాఖ గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం

**-ఉమ్మడి జిల్లాలో 2510 కోట్లు రుణమాఫీ**

**-ఓర్వలేక బిఅర్ఎస్ ధర్నాలు, నిరసనలు**

**-డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి**

మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త



రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని, ఓర్వలేక బిఅర్ఎస్ నాయకులు ధర్నాలు, నిరసనలు చేస్తున్నారనిడిసిసిబి ఉమ్మడి జిల్లాల చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం మిర్యాల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో అయన మాట్లాడారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు మూడు విడుతలుగా రుణమాఫీ అమలు చేశామని, రాష్ట్రంలోనే ఉమ్మడిజిల్లాలో అత్యధికంగా 3లక్షల 37వేల 779 మంది రైతులకు రూ.2510 కోట్ల రుణమాణీ జరిగిందన్నారు. కొన్ని సాంకేతిక కారణాలతోఅధార్ పాస్‌బుక్ లింక్ కాకపోవడం, రేషన్‌కార్డులో పేరు తప్పుగా నమోదు కావడం లాంటి చిన్న చిన్న సమస్యలతో కొంతమందికి అగిందని దాని సవరించేందుకు నోడల్ అధికారులను నియింమిచినట్లు పేర్కొన్నారు. రుణమాఫీ కాంగ్రెస్ ప్రభుతనం విజయ వంతంగా అమలుచేయడాన్ని జీర్ణించు కోలేకనే బిఅర్ఎస్ నాయకులు ధర్నాలు, నిరసనలు అంటూ రైతులను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కల్లబొల్లి మాటలతో రైతులను ఇబ్బందులు పెట్టిన గత బిఅర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు రైతుల పట్ల ప్రేమ చూపుతందన్నారు. రాష్ట్రంలోని రైతులందరికి పూర్తిస్థాయిలో రుణమాఫీ అమలయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంద న్నారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, తమ్మడ ˊబోయిన అర్జున్, నాయకులు చలపతిరావు, గౌసపాషా, తక్కెళ్లపల్లిశ్రీనివాస్, నూకపంగ శ్రీనివాస్, అమృతారెడ్డి పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఆర్‌లో భూములు,ప్లాట్లు కోల్పోతున్న బాధితులకు సరిసమాన భూములను అందజేయాలి






## ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా

**చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త** ట్రిపుల్ ఆర్‌లో భూములు, ప్లాట్లు కొల్పోతున్న బాదితులకు సరిసమానంగా భూములు, ప్లాట్లు అందజేసి భూ నిర్వా సితులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఉపాధ్యక్షులు బొంతల చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం భూ నిర్వాసితుల అఖిలపక్షం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో, ఆర్డిఓ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలను నిర్వహించి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో విలువైన ప్లాట్లు, వివిధ గ్రామాల్లో వ్యసాయ యోగ్యమైన భూము లను కోల్పోతున్నారని, రీజినల్ రింగ్ రోడ్డుకు 40 కిలో మీటర్ల దూరంలో ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ కావాల్సి ఉందన్నారు. రాజకీయ స్వలాభం కోసం కేవలం 28 కిలో మీటర్ల పరిధిలోనే విస్తరించడం సరి కాదన్నారు. మొదటగా ఏర్పాటు చేసిన అలైన్మెంట్ ప్రకారమే భూ సేకరణ చేపట్టాలని, రెండో ప్రతిపాధన మూలంగా భారీగా నష్టం జరుగు తుందన్నారు. ఈ విషయం పై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిలు తక్షణం స్పందించి తగిన న్యాయం చేయాలన్నారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిఎఓకు అందజేశారు. ఈ కార్య క్రమంలో కొండమడుగు నర్సింహా, బండారు నర్సింహా, బూర్గు కృష్ణారెడ్డి, ఆకుల ధర్మయ్య, బత్తుల శ్రీశైలం, భూ నిర్వాసితులు గోపగోని లక్ష్మణ్, బాతరాజు సత్యం,గుజ్జుల సురేందర్‌రెడ్డి, మంచి కంటి భాస్కర్‌గుప్తా, ఉష్కాగుల రమేష్‌గౌడ్, సందగళ్ల మల్లేశం, జాల వెంకటేశం, జాల జంగయ్య, శ్రీశైలం,అంజయ్య, యాదయ్య, మైసయ్య, నర్సింహా, శ్రీకాంత్, జాల బుచ్చమ్మ, పార్వతమ్మ, జయమ్మ, లక్ష్మమ్మ, భార్గవి, గుండె బోయిన సత్యనారాయణ, గాలయ్య, రంగయ్య, వేణు తదితరులున్నారు.

## నేరాలు-దారుణాలు

### గుర్తు తెలియని వాహనం ఢీ : యువకుడు మృతి

*మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని ఈదులగూడ చేరస్తా వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొని శనివారం త ె ల్ల ఎ ా ం ్ ి జ ా వ ు న ్ జాదుపతిజాదవ్‌వన్‌రాజ్(42) మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పరిశుద్ధ కార్మికుడిగాపనిచేస్తే అవివాహితుడైన మృతుడు రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తుండగా, గుర్తు తెలియని వాహనం బలంగా ఢీకొట్టడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని సోదరుడు హరీష్ ఫిర్యాదు మేరకు కేసు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్ టౌన్ సుధీర్‌కుమార్ తెలిపారు.

### ఈసి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, ఆగస్టు 24 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురంలోని ఈసి విద్యాసాగర్ ఆదర్శ పాఠశాలలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘణంగా నిర్వహించారు. చిన్నారులు గోపిక, శ్రీకృష్ణుడి వేషదారణతో ఉట్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కట్ల భాస్కర్‌చారి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ధిక సహాయం అందజేత

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని రాజీవ్ స్మారక భవన్ చైర్మన్ డా॥రావుల మాదవరెడ్డి సహకారంతో కుంట్లగూడెంకు చెందిన మిర్యాల యశోద, పట్టణానికి చెందిన మహేశ్వరం దివ్యలకు సమకూర్చిన ఆర్థిక సహాయంను శనివారం ట్రస్టు ప్రతినిధులు బాదిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్టు సెక్రటరీ ఎం.ఎ.ఖయ్యూం, స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణ, పల్సం సత్యం, పల్సం శ్రీను, దేప రాజు, ఎండి.చాంద్‌పాషా, ఖదీర్, గంజి బాలయ్య, పల్సం యాదయ , మహేశ్వరం దివ్య, నల్ల నర్సింహా, గుండు లక్ష్మణ్, గుండు నర్సింహా, వెంకటేశం, అంజన్‌దాసు, వల్లకాటి అనిల్‌కుమార్, శేఖర్ తదితరులున్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*చౌటుప్పల్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చౌటుప్పల్‌లోని చందన స్కూల్, ట్రినిటీ తదితర పాఠశాలల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికమ్మ, చిన్ని కృష్ణుల వేషదారణలో ఉట్లు కొట్టే కార్యక్రమాలను కన్నుల పండుగగా నిర్వహించారు. చందన స్కూల్‌లో నిర్వహించిన వేడుకల్లో పాఠశాల ప్రిన్సిపల్ అవ్వారు రామేశ్వరీ, అధ్యాపకులు కె.స్వప్న, పద్మ, రేణుక, గీత, స్వప్న, అర్చన, జగదీశ్వరీ, కవిత, రమ, దీప, శ్రీలత, లావణ్య తదితరులున్నారు. ట్రినిటీ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల అధ్యాపకులు తదితరులున్నారు.

## తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న గోళి నరేందర్‌రెడ్డి

*బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా ముదిరాజ్ కాలనీకి చెందిన బన్నీ ముదిరాజ్ పెద్దమ్మ తల్లికి సమర్పించటం కోసం తీసిన తొట్టె కార్యక్రమానికి మాజీ ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని తొట్టెల ఊరేగింపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల చిన్న, మంద వంశీ, గుండెగళ్ల మహేందర్, పొన్నాల రంజిత్, గుండెగళ్ల రాజేందర్, పిట్టల రాకేష్, ముదిరాజ్ కాలనీ వాసులు తదితరులున్నారు.

## మంచాల రవికుమార్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ల

*బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి యశోదా ఆస ్పత్రిలో చికిత్స పొందుతున్న మండల సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరామర్శించారు. ఆయన వెంట మాజీ మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు, రహీంఖాన్‌గూడ గ్రామశాఖ అధ్యక్షులు పంజాల రామారావు తదితరులున్నారు.



## ట్రాక్టర్ పల్టీకొట్టి యువ రైతు మృతి

*నిడమనూరు, అగస్టు 24, ప్రభాతవార్త:*



ట్రాక్టర్ పల్టీకొట్టి యువ రైతు మృతి చెందిన సంఘటన నిడమనూరు మండలం తుమ్మడం గ్రామంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తుమ్మడం గ్రామానికి చెందిన గోళి శోభన్‌బాబు (45) అదే గ్రామానికి చెందిన సిద్దాపంగు సైదులు వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో కరిగట్టు చేసేందుకు వెళ్లాడు. కరిగట్టు చేస్తుండగా ట్రాక్టర్ పొలంలో దిగబడింది. దీంతో ట్రాక్టర్‌ని బయటకు తీసేక్రమంలో ఫుల్‌వీల్స్‌కి ఒక కర్రను కట్టి హైస్పీడ్ రేస్ ఇవ్వడంతో ట్రాక్టర్ ఒక్కసారిగా తిరిగి పల్టీకొట్టడంతో శోభన్‌బాబుపై ట్రాక్టర్ పడి మట్టిలో కురుకొని పోయాడు. గమనించిన స్థానికులు వెంటనే జేసీబీ సహాయంతో ట్రాక్టర్‌ని తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడు తనకున్న వ్యవసాయ పనులు చేసుకుంటూ కిరాయి పనులకు వెళ్తాడు. మృతుడికి భార్య, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు మృతుడి భార్య గోళి రాధ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్‌రావు తెలిపారు.



# జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఖాజా ఎజాజుద్దీన్‌ను గెలిపించాలి

**కోదాడ, ప్రభాతవార్త :**

జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఖాజా ఎజాజుద్దీన్‌ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మండల యూత్ కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిని ఎంపిక చేయడం జరిగిందని, 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వరకు ఓటు వేసే హక్కు ఉంటుందన్నారు. విత్‌ఐవైసీ అనే మొబైల్ యాప్ ద్వారా ఆగస్టు 14 నుంచి సెప్టెంబర్ 14వ తేదీ వరకు తమ ఓటు హక్కును వినియోగించు కోవాలన్నారు. ఒక వ్యక్తి యాప్ ద్వారా 6 ఓట్లు వేయాల్సి ఉంటుందని, జిల్లా యూత్ కాంగ్రెస్ అభ్యర్థిగా యూత్ కోదాడకు అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



అన్ని మండలాల కన్నా కోదాడ మండలంలో అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు సీతారాంరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, సీనియర్ నాయకుల మందలపు శేషు, తొండపు సతీష్, పీఏసీఎస్ చైర్మన్‌లు ఒరుగంటి శ్రీనివాస్‌రెడ్డి, నంబూరి సూర్యం, మాజీ సర్పంచ్ బెంజిమాన్, జబ్బార్, బాజాన్, శరబయ్య, నాగిరెడ్డి, ఈర్ల నరసింహారెడ్డి, నాగప్రసాద్, సుభాష్‌రెడ్డి, లతీఫ్, కుక్క దప్పు నాగరాజు, బాలకృష్ణ, క్రాంతికుమార్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు వెంటనే చేపట్టాలి

**కోదాడ, ప్రభాతవార్త :**



పట్టణంలో విషజ్వరాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీజేపీ నాయకులు జిల్లా జనార్దన్ ఆధ్వర్యంలో శనివారం మున్సిపల్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. అన్ని వార్డులలో దోమలతో ప్రజలకు విషజ్వరాలు అనేక అంటూ వ్యాధులు వ్యాపిస్తున్నాయని, ఖాళీ స్థలాలలో డ్రైనేజీలలో దోమలు ఏరి వాటి వల్ల ప్రజల అనారోగ్యాలకు గురవుతున్నారని బీజేపీ పట్టణ నాయకులు జిల్లా జనార్దన్ అన్నారు. వెంటనే మున్సిపల్ చైర్మన్ ,కమీషనర్ అధికారులు చొరవ తీసుకుని అంటు వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టి పిచ్చి మొక్కలు తొలగించి దోమల మందు పిచికారి చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా చూడాలని కోరారు. తక్షణ చర్యలు చేపట్టకపోతే బీజేపీ పార్టీ తరుపున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఒరుగంటి శ్రీనివాస్, మునగాల శ్రీనివాస్, మల్లెబోయిన వెంకటేష్‌బాబు, యాదవ్ స్వామి, నాగేశ్వరరావు, సంపెట భాగ్యరాజు, చలం వెంకటేష్ కొదుమూరి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**మునగాల, ప్రభాతవార్త :**



మునగాల మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ కృష్ణమూర్తి మాట్లాడుతూ .. పిల్లలకు పండుగలు ప్రత్యేకత తెలుసుకునే విధంగా ఉండేందుకు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రతి విద్యార్థి విద్యాభ్యాసంలోనే అన్ని విషయాలు తెలిసే విధంగా ఉపాధ్యాయుల కృషి చేయాలన్నారు. అనంతరం పిల్లలు, ఉపాధ్యాయ బృందం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని ఆహ్లాదకరమైన వాతావరణంలో సరదాగా నిర్వహించారు. ఉట్టి కొట్టేందుకు పిల్లలతో పాటు ఉపాధ్యా యులు పోటీ పడ్డారు. రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చట గొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటపాటలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సతీష్, ఉపాధ్యాయులు గాయం శ్రీనివాసరెడ్డి, సతీష్, నెహ్రు, రమేష్, అంజి, మహేష్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న కృష్ణాష్టమి వేడుకలు

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఆకట్టుకున్నాయి. చిన్నారులైన విద్యార్థులు చిన్ని కృష్ణుడు గోపిక వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా గోపికలతో చిన్ని కృష్ణులు కలిసి నృత్యం చేశారు. గోపికలతో చిన్ని కృష్ణులు ఉట్టి కొట్టే సన్నివేశం ఆకట్టుకుంది. పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మన పండుగలు సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. 100 మందికిపైగా విద్యార్థుల్లో గోపిక కృష్ణవేషధారణలో పాల్గొన్నారు. ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ మహేష్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వీరయ్య, సైదులు, హర్ష, రాంబాబు, లక్ష్మీ, మల్లిక, రమ్య, కరుణ, ఉరజియా, జ్యోతి, విమల కుమారి, దీన వైదేహి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

# రోడ్డు నిర్మాణంలో జాప్యంతో ఇక్కట్లు

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:** మండలంలోని రత్నవరం గ్రామ నుండి తెల్లబెల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణంలో జాప్యం జరుగుతుండడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. గత సంవత్సరం కాలంగా రోడ్డు నిర్మాణము నత్త నడకన సాగుతుంది. బీటీ రోడ్డు నిర్మాణంలో భాగంగా రోడ్డుని తవ్వారు. దీంతో కంకర తేలి రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. పాదాచారులు సైతము నడిచి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. నిత్యము ఈ రహదారి గుండా వందలాది వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కంకర తేలి గుంటలు పడడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పలువురు ద్విచక్ర వాహన చోదకులు కింద పడిన సంఘటనలు చోటు చేసుకున్నాయి. నిత్యం కోదాడ, మునగాల, నడిగూడెం, రామాపురం తదితర గ్రామాలకు ఎంతోమంది వెళ్లి వస్తుంటారు. రోడ్డుపై ప్రయాణం ప్రాణాంతకంగా మారడంతో ఆందోళన చెందుతున్నారు. బిల్లులు మంజూరు కాక కాంట్రాక్టర్ మధ్యలోనే పని వదిలేసి వెళ్లారని పలువురు పేర్కొంటున్నారు. సమస్య పరిష్కారం కాకపోవడంతో ఇబ్బందులు తొలగడం లేదు. గతంలో పలు పార్టీల నాయకులు రహదారిపై ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టారు. అయినప్పటికీ అధికారులు స్పందించకపోవడంతో రోజురోజుకు రోడ్డు మరింత అధ్వానంగా తయారవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణము పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్‌లు ప్రారంభం



**కోదాడ, ప్రభాతవార్త :** 14 సంవత్సరాలు ఉండి బడి మధ్యలో మానేసిన వారికి చదువుకు దూరమైన వారికి 10వ తరగతి చదువుకునే సువర్ణ అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. పదవ తరగతి పూర్తి చేసి 15 సంవత్సరాలు నిండిన అందరూ ఇంటర్మీడియట్ కళాశాలలో చదువు మానేసిన వారికి ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే గొప్ప అవకాశాన్ని ఓపెన్ స్కూల్ ద్వారా ప్రభుత్వం కల్పిస్తుందని మండల విద్యాశాఖాధికారి సలీం షరీఫ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కోదాడ ప్రాంతంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కోదాడ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం, మునగాల, అధ్యాన కేంద్రాల్లో తమ పేరును నమోదు చేసుకుని ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు హాజరు కావాలని ఆయన తెలిపారు. పదవ తరగతికి రిజిస్ట్రేషన్ రూ.150, బాలికలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దివ్యాంగులకు మాజీ సైనిక ఉద్యోగ పిల్లలకు అడ్మిషన్‌లు రాయితీ కలదని, వీరికి రూ.1000మాత్రమే ఓపెన్ కేటగిరి బాలురకు రూ.1400, ఇంటర్మీడియట్ ఫీజు వివరాలు రిజిస్ట్రేషన్ ఫీజు రూ.300లు, స్త్రీలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగులకు మాజీ సైనిక ఉద్యోగుల పిల్లలకు అడ్మిషన్‌ల రాయితీ కలదని, వీరికి రూ.1200లు మాత్రమే ఓపెన్ కేటగిరి బాలురకు 1500లుగా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది అన్నారు. పూర్తి చేసిన దరఖాస్తు ఫారంను టీఎస్ఆన్‌లైన్ మీసేవా ద్వారా అక్టోబర్ 30 వరకు దాఖలు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు కోదాడ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ హెచ్.ఎం డి.మార్కండేయ 9912451123ను సంప్రదించాలన్నారు.

కోదాడ
వార్త



# కాజ్ వే నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**

మండలంలోని రత్నవరం గ్రామ ప్రధాన రహదారి చెరువు అలుగుపై నిర్మించిన కాజ్ వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కాజ్ వేపై పలుచోట్ల గుంతలు పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. నిత్యం ఈ కాజు వే గుండా ఎన్నో వాహనాలు వివిధ గ్రామాలకు ప్రయాణిస్తుంటాయి. నడిగూడెం, తెల్లబెల్లి, శ్రీరంగాపురం, రామాపురం, చాకిరాల, సిరిపురం, వల్లపురం, రామచంద్రపురం తదితర గ్రామాలకు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాజ్వే పై గుంటలు ఉండడంతో భారీ వాహనాలు ప్రయాణించలేని పరిస్థితి నెలకొంది. తాత్కాలిక మరమ్మతులు జరిపినప్పటికీ వర్షాలకు తిరిగి దెబ్బతిన్నాయి. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది తప్పడం లేదు. భారీ వాహనాలు కాజ్వేపై దిగబడిన సంఘటనలు కూడా చోటు చేసుకున్నాయి. గతంలో అధికారులకు శాశ్వత మరమ్మతులు జరిపించాలని ప్రజలు పలుసార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. పరిస్థితి యధాస్థితికి చేరుకుంది. దీంతో రోజురోజుకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. అధికారులు స్పందించి కాజ్వే మరమ్మతులు జరిపించి రాకపోకలకు ఇబ్బందులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మునగాల, ప్రభాతవార్త :**



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని ముద్దులచెరువు వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం .. హైద్రాబాద్ నుంచి విజయవాడ వెళ్తున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సు రోడ్డు దాటుతున్న వ్యక్తిని ఢీ కొట్టడంతో ఈ రోడ్డు ప్రమాదంలో మలిరెడ్డి శ్రీనివాసరావు అక్కడిక్కడే మృతిచెందాడు. మృతుడు తూర్పుగోదావరి జిల్లా కృష్ణపాలెం గ్రామానికి చెందిన వారని తెలిపారు.బస్ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తతో ఈ ప్రమాదం వాటిల్లిందని ఆయన తెలిపారు. మృతుని అల్లుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

# రుణమాఫీ ఫిర్యాదుల స్వీకరణ

**నడిగూడెం, ఆగస్టు 24, ప్రభాతవార్త:**



రూ.2లక్షల రుణమాఫీ విషయంలో సందేహాలు ఉంటే నివృత్తి చేసుకోవాలని కోదాడ ఏడిఏ ఎల్లయ్య అన్నారు. రైతు రుణమాఫీకై రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన ఫ్యామిలీ గ్రూప్ ప్రత్యేక యాప్ ట్రయల్ రన్ కార్యక్రమాన్ని శనివారం రత్నవరం గ్రామంలో ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. రుణమాఫీకి సంబంధించి మార్గదర్శకాలు ప్రభుత్వము జారీ చేసిందని, అందుకు అనుగుణంగా రైతుల ఖాతాల్లో రుణమాఫీ సొమ్ము జమ అవుతుందన్నారు. రుణమాఫీ కాలేదని ఆందోళన చెందొద్దన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులందరికీ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఫిర్యాదులను వాటిని పరిశీలించిన అనంతరం రైతుల సందేహాలను నివృత్తి చేశారు. యూరియా కొరత లేదని రైతుల అవసరాల మేరకు అందుబాటులో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి దేవప్రసాద్, రైతులు, వ్యవసాయ విస్తరణ అధికారులు పిచ్చయ్య, మౌనిక, ఉప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ జెండా విద్యార్థులకు అండ

**ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

*డిండి, ఆగస్టు 24,ప్రభాతవార్త*

ఎఐఎస్ఎఫ్ జెండా విద్యార్థులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు పేర్కొన్నారు.శనివారం ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా డిండి మండల కేంద్రంలోని ప్రజా భవన్‌లో ఏఐఎస్ఎఫ్ డిండి మండల సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వార్షికోత్సవాల వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఏఐఎస్ఎఫ్ జండా ఆవిష్కరించి అనంతరం అయన మాట్లాడుతూ త్యాగాలు, పోరాటాలే ధ్యేయంగా అఖిల భారత విద్యార్థి సంఘం (ఏఐఎస్ఎఫ్) పనిచేస్తుందని,శాస్త్రీయ విద్య విధానం అమలు, విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడుతుందని,మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమ వారసత్వంతో, కార్పొరేట్ విద్య వ్యవస్థ పాలకుల అనాలోచిత సంస్కరణపై మరో పోరాటానికి విద్యార్థులు సిద్ధం కావాలన్నారు.స్వాతంత్రం మా జన్మహక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. మెకాలే విద్యా విధానం మాకొద్దంటూ విద్యరంగంలో సంస్కరణ కోసం పోరాడి కొఠారి కమిషన్ సిఫారసుల అమలు చేయాలని పోరాటం చేసిన ఘనమైన చరిత్ర ఏఐఎస్ఎఫ్‌దేనన్నారు. స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో తెలంగాణ పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకొని పోరాడాలన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో ఏఐఎస్ఎఫ్ పోరాటం చారిత్రాత్మక మైనదన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో విద్యా విధానాన్ని ధ్వంసం చేసే కుట్రలను తిప్పికొడతామన్నారు. డిండి మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నిర్మించాలని, నూతన ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఏర్పాటు చేయాలని ఈసందర్భంగా తీర్మానించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సూరిగి వినయ్, డివిజన్ సహాయ కార్యదర్శి ఎనిమల్ల సాయి,మండల అధ్యక్షులు కాంపల్లి భాను, నాయకులు ముకురాల శశి,ముద్దామల్ల అక్షయ్,నక్క ఆనంద్, బొల్లె అరవింద్, చైతన్య,సిద్దు,వినయ్,జశ్వంత్,శివ,గణేష్, మహేష్, సందీప్, ఉదయ్, అనూష, చైతన్య,కృష్ణవేణి,మౌనిక పాల్గొన్నారు.

# ప్రయివేట్ అటెండర్‌కు ఆర్థిక సహాయం

**పూర్వ విద్యార్థుల అపూర్వ సహాయం**

**కట్టంగూర్,ఆగస్టు 24,ప్రభాతవార్త** తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను మర్చిపోతున్న ఈ రోజుల్లో తాము చదువుకున్న పాఠశాలలో ప్రయివేట్ అటెండర్‌గా పనిచేసిన వ్యక్తిని గుర్తుంచుకొని అతని వృద్ధాప్యాన్ని,ఆర్థిక పరిస్థితిని గుర్తుంచుకొని ఆర్థిక సహాయం అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు పూర్వ విద్యార్థులు. వివరాల్లోకి వెళితే కట్టంగూర్ మండలంలోని ముత్యాలమ్మగూడెం ఆవాసప్రాంత పరిధిలోని పోప్‌పాల్ 6 ఉన్నత పాఠశాలలో ప్రయివేట్ అటెండర్‌గా పనిచేసిన కాడింగు బాలనర్సింహ ప్రస్తుతం వృద్ధాప్యంతో ఇంటివద్దే ఉంటున్నాడు. అతని అనారోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితిని గమనించి అప్పటి 19998-99 బ్యాచ్‌నకు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు కలిసి రూ.20వేలను సేకరించారు. ఈమేరకు సేకరించిన నగదును శనివారం మండల కోఆప్షన్



మాజీ సభ్యులు షేక్ జానిపాష ఆధ్వర్యంలో బాలనర్సింహకు అందజేశారు. ఈసందర్భంగా అటెండర్‌గా పనిచేసిన తనను గుర్తుంచుకొని తన పరిస్థితి గమనించి ఆర్థిక సహాయం అందజేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో మండల కోఆప్షన్ సభ్యులు షేక్ జానిపాషతో పాటు శంకర్, శ్రీనివాస్‌రెడ్డి, పరమేశ్వర్, మధుసూదన్‌రెడ్డి, సైదిరెడ్డి, విజయలక్ష్మి, స్వప్న, శ్యామల, అమృత, ఆనంద్ తదితరులు ఉన్నారు.

# జిట్టాను పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

*బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా యశోదా ఆస ్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ కారుడు జిట్టా బాలక్రిష్ణారెడ్డిని శనివారం యశోదా ఆస్పత్రిలో రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సందర్శించి పరామర్శించారు. జిట్టా సతీమణి సునితను కలిసి మనోధైర్యం చెప్పారు. జిట్టా కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి తదితరులున్నారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం కృషి చేయాలి

**-ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి**

**మోత్కూర్ ప్రభాతవార్త:** డ్రగ్స్ రహిత తెలంగాణ కోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని మోత్కూర్ ఎస్సై ఏమిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం విపంచి ఫౌండేషన్, ఆనంతుడు ఫౌండేషన్ సంయుక్తంగా రూపొందించిన డ్రగ్స్ రహిత తెలంగాణ వాల్ పోస్టర్లను ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. నేటి సమాజంలో యువత డ్రగ్స్‌కు అలవాటు పడి తమ భవిష్యత్‌ను కోల్పోతున్నారని, స్వచ్ఛంద సంస్థలు, మీడియా, పోలీసులు, హెల్త్ డిపార్ట్మెంట్ డ్రగ్స్‌పై యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విపంచి, ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్, ఏఎస్ఐ జె.శ్రీనివాస్, కోఆర్డినేటర్ బూరుగు గోపికృష్ణ, ఫౌండేషన్ సభ్యులు దబ్బేటి సోంబాబు, జక్కుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాల వేడుకలు

*బీబీనగర్, ఆగస్టు 24 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం కొండమడుగు, రాఘవాపురం, చిన్నరావుపల్లి తదితర గ్రామాల్లో శనివారం గ్రామ దేవతలకు బోనాలు సమర్పించారు. గ్రామాల్లోని పెద్దమ్మ, కాటమయ్య, బీరప్ప దేవాలయాలకు మహిళలు బోనాలతో డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా వెళ్లి నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా భక్తుల కోసం అన్న ప్రసాద వితరణ చేపట్టారు.



# ఆకట్టుకున్న చిన్నారుల వేషదారణ

*చొప్పదండి ప్రభాతవార్త:*

మండలంలోని లిటిల్ ఐలాండ్ హైస్కూల్‌లో శ్రీ కృష్ణాజన్మష్టామి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో చిన్నారుల వేషదారణ పలువురిని అకట్టుకుంది. ఈ మేరకు కరస్పాండెంట్ కడారి రవికుమార్ ఆద్వర్యంలో శ్రీకృష్ణాజన్మష్టామి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూ పండగల విశిష్టతపై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు ఆటపాటలను ప్రదర్శిస్తూ ఉట్టి కోట్టారు.




# హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కె వాక్


*దేవరకొండ, ఆగస్టు 24, ప్రభాతవార్త:*



పేదరికంలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న చిన్నారులు చదువుకోవడానికి ఆర్థిక సహాయం అందించేందుకు శనివారం దేవరకొండ పట్టణంలో హెల్పింగ్ అండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2కె వాక్ కార్యక్రమం నిర్వహించారు. రన్‌ను దేవరకొండ డివిజన్ జడ్జి కెవిఎస్ హరీష్‌బాబు, మున్సిపల్ కమీషనర్ భాస్కర్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు పశ్చిమ బెంగాల్ రాష్ట్రం కలకత్తాలో జరిగిన జూనియర్ మహిళ డాక్టర్ హత్య ఘటనపై అసోసియేషన్ సభ్యులతో పాటు , విద్యార్థులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు రెండు నిమిషాలు మౌనం పాటించారు. హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు కృష్ణవేణి స్కూల్, ఎస్‌పిఆర్ స్కూల్, బ్రిలియంట్ స్కూల్, రవీంద్ర భారతి స్కూల్, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఈ వాక్‌లో పాల్గొన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సేవలను విద్యార్థులకు వివరించే బ్యానర్లను ప్రదర్శిస్తూ వాక్ విజయవంతంగా జరిగింది.

# వివాహ వేడుకల్లో బీజేపీ నాయకులు

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కొల్లూరి రమేష్ వివాహం శనివారం జరగగా హాజరైన బీజేపీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాల శ్రీనివాస్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు మెండు భగవాన్ రెడ్డి, ఓబీసీ మండల అధ్యక్షుడు కాకళ్ల నవీన్, మండల నాయకులు దాచేపల్లి శ్రీనివాస్, సంజీవరెడ్డి, శీలం పాపిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్రగోకుల వినోద్, కుడికాల నరేందర్, రంగ నరేష్, కరుణాకర్ గౌడ్, రాజం నగేష్, చిగుళ్ల బీరప్ప, శివగౌడ్, గుర్రం పాండు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మధ్యాహ్న భోజనం

**ప్రభాతవార్త, బొమ్మలరామరం:** మండల కేంద్రంలోని జూనియర్ ఇంటర్ ప్రభుత్వ కళాశాలలో లెక్చరర్లు, దాతల సహయాంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం శనివారం మొదలు పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థుల సంఖ్య పెంచటానికి ఈ కార్యక్రమం చేపట్టం అని అన్నారు. దాతలు ఎవరు అయిన ఉంటే కళాశాల అభివృద్ధికి సహాయం చేయాలని కోరారు. అవయం ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థికి 6 నోట్ బుక్స్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీదేవి, లెక్చరర్లు, సుజాత, జీవీ లీల, సరితా, రేణుక, వెంకటేశ్వర్లు, రాజు, రవిప్రసాద్, గోపి తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య పోరాటంలో త్యాగాల చరిత్ర కలిగిన సంఘం ఏఐఎస్ఎఫ్

...జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ

**నాంపల్లి,24ఆగష్టు,ప్రభాతవార్త:**

స్వాతంత్ర్య పోరాటంలో పిడికిలి భిగించి స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని నినదించిన విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఆ సంఘం జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు.శనివారం నాంపల్లి మండలంలోని పెద్దాపురం గ్రామంలోని మోడల్ స్కూల్లో ఏఐఎస్ఎఫ్ 89వ వార్షికోత్సవాల సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటినుండి నేటి వరకు శాస్త్రీయ విద్యావిధానం అమలు, అందరికీ సమాన విద్య,ప్రభుత్వ విద్య పరిరక్షణకోసం, అధిక ఫీజులు డొనేషం లకు వ్యతిరేకంగా సంక్షేమ హాస్టల్,పాఠశాలల సమస్యలకొసం ఏఐఎస్ఎఫ్ పోరాటం చేస్తుందన్నారు.దేశంలో స్త్రీకి రక్షణ లేకుండా పోయిందని మహిళలు అత్యాచారాలకు గురవుతున్నారని, నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా



కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టల్స్ లో ఉన్న విద్యార్థులకు దుప్పట్లు,ప్లేట్లు,పెట్టెలు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు అన్నెపాక అనిల్, పోలేని సందీప్, మహేష్,కిరణ్,రాజేష్, స్వాతి,శిరీష, కల్పన, అశ్విని, జాన్సీ, చందన,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బోనాలు

**చండూరు రూరల్,24ఆగష్టు,ప్రభాతవార్త:**



శ్రావణమాసంలో బోనాల కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని తాస్కానిగూడెం గ్రామంలో శనివారం అంగరంగ వైభవంగా బోనాల పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆడపడుచులు తమ కుటుంబ సభ్యులు అంతా సుఖ సంతోషాలతో పసిడి పంటలు పండాలని కోరుకుంటూ గ్రామ దేవతలకు మొక్కుకుంటూ, అదేవిదంగా గత సంవత్సరంలో మొక్కుకున్న కోరికలను ఈ సంవత్సరం శ్రావణమాసంలో నైవేద్య రూపంలో అమ్మవారికి సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.ఈ సందర్భంగా ఆడపడుచులు,మహిళలకు గ్రామ దేవతలకు కొబ్బరికాయలు, నైవేద్యం ,నూతన వస్త్రాలను గ్రామ దేవతలకు సమర్పించి చల్లగా చూడాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి నిర్వాహకులు పాలకూరి సురేష్ గౌడ్,మాజి సర్పంచ్ అబ్బనబోయిన అంజయ్య, వంగూరి యాదయ్య, ఆవుల మనోహర్, ఆవుల లింగయ్య ఆవుల వెంకన్న, నెల్లికంటి రమేష్, పగిళ్ల శేఖర్ కొండ శేఖర్ గౌడ్, కొప్పు వెంకటేషులు, వరకాల కృష్ణయ్య,గ్రామ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

# ముగిసిన ఎస్‌జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు

...ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షీల్డులు అందజేత
...ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజయకేతనం
..అభినందించిన ఎంఈవో గురువారావు

**చింతపల్లి,24ఆగష్టు,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ చింతపల్లి మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు శనివారం ముగిశాయి.రెండు రోజుల పాటు జరిగిన ఈ క్రీడా పోటీల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారు. అండర్ 14,అండర్ 17 బాలికలు,బాలుర కబడ్డీ,ఖోఖో, వాలిబాల్, రన్నింగ్ క్రీడలు నిర్వహించారు. ముగింపు కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు మెమొంటోలు,ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమని, పాఠశాల స్థాయినుండే క్రీడలను ప్రోత్సహించాలని అన్నారు.క్రీడలు శారీరకంగానే కాకుండా ఏకాగ్రతను పెంపొందిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి భోజన వసతి ఏర్పాటు చేసిన తాజా మాజి సర్పంచ్ బొడ్డు



శ్రీనివాస్‌కు,బహుమతులను ప్రధానం చేసిన విద్యాధర్, క్రీడాకారులకు జెర్సీలను అందించిన రవిశంకర్‌రెడ్డి,ఆర్థిక సహాయం అందించిన ఈరటి మల్లేష్, ఎంపిటిసి అనిత శ్రీశైలం,కట్టా మహేష్, ఈరటి యాదయ్య, పిఎస్‌హెచ్ ఎం.నారాయణరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులబృందంకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు.అదేవిదంగాఅన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ,ఉపాధ్యాయులకు, సహకరించిన పోలీస్.ప్రెస్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ముందస్తుగా ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**మునుగోడు,24ఆగష్టు,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీ కృష్ణుడు వేషధారణలో పిల్లనగ్రోవి ఊదుతూ ,విద్యార్థినిలు గోపికల వేషధారణలతో అలరించారు.అనంతరం విద్యార్థులు ఆనందోత్సాహాల మధ్య ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాదగోని భిక్షంగౌడ్,కరస్పాండెంట్ మాదగోని వినోద, ఉపాధ్యాయులు జంగిలి నరసింహ,కోటి ,కర్నాటి అశోక్, విద్యాసాగర్, సింగం లింగస్వామి, ఎస్‌కె షమీమా,వల్లి, రమ్య,మౌనిక,ఝాన్సీ, రెబేకా, రాజేశ్వరి, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని ఎమ్మెల్యేకు వినతి

**చౌటుప్పల్, ఆగష్టు 24 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 19వ వార్డులోని ప్రజలు శనివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆర్టీసి బస్టాండ్ ప్రహరి పక్కన ఉన్న పది పీట్ల రోడ్డును 40 ఫీట్ల రోడ్డుగా విస్తరించాలని, భవిష్యత్తులో చౌటుప్పల్ చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా మార్చే అవకాశం ఉన్న దృష్ట్యా రోడ్డు విస్తరణ చేపడితే మెరుగైన సౌకర్యం కల్పించినట్లు అవుతుందని విన్నవించారు. దీంతో 19వ వార్డు ప్రజల రాకపోకలు సాగుతాయన్నారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డు కాలనీ వాసులు తదితరులున్నారు.




# సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

**చండూరు,24ఆగష్టు,ప్రభాతవార్త:**



స్థానిక సన్‌షైన్ హైస్కూల్లో కృష్ణాష్టమి పండుగ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న ఆధ్వర్యంలో విద్యార్థులు,పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఉట్టు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు గోపిక , శ్రీకృష్ణుని వేషధారణతో కోలాటాలు,నృత్యప్రదర్శనతో అలరించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకలను అందరూ కలిసి జరుపుకోవడం,ఉట్లు కొట్టడం వంటి కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థులకు పండుగ విశిష్టతను తెలియజేయడం వల్ల వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయవచ్చుని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్,లతీఫ్‌పాషా,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు ,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గంజాయిపై అవగాహన సదస్సు

...ఎస్ఐ వెంకన్న



**చండూరు,24ఆగష్టు,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం చండూరు ఎస్ఐ వెంకన్న ఆధ్వర్యంలో గంజాయిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువుతోపాటు సృజనాత్మక నైపుణ్యాన్ని పెంచుకోవాలని, నిత్య జీవితంలో అవసరమయ్యే మెలకువలను నేర్చుకోవాలని అన్నారు.మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని అన్నారు.ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని సూచించారు. మండలంలోని ప్రతి గ్రామంలో గంజాయి టోల్ ఫ్రీ నెండర్ 8712670266 తెలుపుతూ గంజాయి రవాణా,తాగేవారి సమాచారం వాల్ పెయింట్ వేయించడం జరిగిందని అన్నారు.



# వ్యకాస రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలి

## తెవ్యకాసం రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి

**చిట్యాల రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 26 నుండి 28 వరకు మూడు రోజుల పాటు జరుగ నున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఆసంఘం రాష్ట్ర కమిటి సభ్యుడు కత్తుల లింగస్వామి పిలుపునిచ్చారు. చిట్యాల మండలంలోని నేరడలో గ్రామంలో శనివారం నిర్వహించిన ఆ సంఘం సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. వ్యవసాయ కార్మిక కుటుంబాలను ఆదు కునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి రూ. 12వేలు ఇస్తామని చెప్పిన సిఎం రేవంత్‌రెడ్డి ఎనిమిది నెలలు గడుస్తున్నప్పటికి హామీ అమలుకు నోచుకోలేదని వెంటనే అమలు చేసి మాట నిలబెట్టుకోవాని డిమాండ్ చేశారు. ఇల్లు లేని పేదలందరికీ ఇంటి స్థలాన్ని ఇచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదల గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఆవిధానాన్ని మానుకొని, అర్హత కలిగిన పేదలందరికి పట్టాలిచ్చి, ఇల్లు నిర్మించి ఇవ్వాలని, పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికుల వేతనాలను పెంచేందుకు గత ప్రభుత్వం కనీసవేతన జీవోను తీసుకొచ్చినదని గుర్తుచేశారు. దీంతో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా జీవోను సవరించి దినసరి రూ. 600 ఇస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే



ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వము అవలంభిస్తున్న వ్యవసాయ కార్మిక వ్యతిరేక విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లపై పోరాటాలు నిర్వహించటానికి వ్యవసాయ రంగంలో పనిచేస్తున్న కార్య కర్తలకు, అవగాహన పెంచేందుకు నిర్వహించే శిక్షణ తరగతులలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు కల్లూరు కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు రెడపాక మల్లయ్య, సహాయ కార్యదర్శి లోడె విష్ణు, రైతు సంఘం అధ్యక్షులు లడే రాములు, కల్లూరి లక్ష్మయ్య పాల్గొన్నారు.

# ఆపదలో మిత్రుల ఆపన్న హస్తం

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త



తమ వెంట చదువుకున్న తోటి మిత్రుడు అనారోగ్యంతో బాధపడుతూ హైద్రాబాదులో ని నిమ్స్ ఆస్పత్రిలో గుండెకు సంబంధించిన వ్యాధికి చికిత్స పొందు తున్నారని తెలుసుకున్న మిత్రులు ఆపన్న హస్తాన్ని అందించారు. మండల కేంద్రంలోని ఒకప్పటి నలంద పాఠశాలలో 2002-03 సంవత్సరంలో తమతో పదవ తరగతి చదువుకున్న ఎం.డి.ఆజంఖాన్ గుండె సంబంధించిన వ్యాధితో చికిత్స పొందుతుండగా అప్పటి ఆయన తోటి మిత్రులు తమ వంతు సహాయంగా రూ.45,000/- రేపాయల ఆర్థిక సహాయాన్ని అందించి స్నేహబంధాన్ని చాటుకున్నారు.తమ వంతుగా మొత్తం చికిత్సకు అవసరమైన డబ్బు సాయం చేయలేకపోయినా కొంతవరకు సహాయం చేసి ఆపన్న హస్తాన్ని అందించారు.కార్యక్రమంలో గుంటోజు రమేష్, ప్రతికంఠం ప్రేమ్‌చంద్‌రాజ్, చిలక శ్రీను, శిరిగమల్ల రాజు, పేర్ని సతీష్, బొబ్బలి మధు, వడ్డెగుంట రాము తదితరులు హైద్రాబాదులోని నిమ్స్‌కు వెళ్ళి ఆయనను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందించారు.

# ప్రాణదాతలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన పట్టేటి బిక్షం క్రాంతి

కేతేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:



నల్లగొండ పట్టణంలో లీలావతి హాస్పిటల్ ఇనుపాముల గ్రామానికి చెందిన మాచర్ల వెంకమ్మ కాలు విరిగి అవసరమైన మా బ్రదర్ మేరుగుమళ్ళ బిక్షం నన్ను సంప్రదించగా వెంటనే ప్రాణదాతలు ఫౌండేషన్ గ్రూపులో సమాచారం పోస్ట్ చేయగా, వెంటనే సమాచారం పోస్ట్‌చేయగా వెంటనే సమాచారం చూసి స్పందించిన కేతేపల్లి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన పట్టేటి బిక్షం బ్రదర్ తన తమ్ముడు క్రాంతి తమ్ముడిని తీసుకొని నల్లగొండకు వెళ్ళి రక్తదానం చేయడం జరిగింది. రక్తదానం చేసిన తమ్ముడు క్రాంతికి మరియు సహకరించిన పట్టేటి బిక్షం బ్రదర్‌కి ప్రాణదాతలు ఫౌండేషన్ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వ్యవసాయ సహాయ సంచాలకుడుగా ఎల్లయ్య



**కోదాడ, ప్రభాతవార్త :** కోదాడ వ్యవసాయ సహాయ సంచాల కుడుగా డీ.ఎల్లయ్య శనివారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఇంచార్జ్ ఏడీఏగా ఉన్న ఎం.రాజగోపాల్ సెలవుపై వెళ్ళడంతో మునుగోడు నుంచి ఎల్లయ్య బదిలీపై వచ్చి కోదాడ ఏడిగాఏగా బాధ్యతలు స్వీక రించారు. వానాకాలం సీజన్‌కు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, నాసిరకం ఎరువులు అమ్మకాలు జరిపినా, డీలర్లు అదనపు రేట్లకు ఎరువులు అమ్మినా చర్యలు తప్పవని ఏడీఏ హెచ్చరించారు.

# ఆడపిల్ల చదువు దేశ భవిష్యత్తుకు పునాది

మునగాల ప్రభాతవార్త:



పిల్లల చదువు దేశ భవిష్యత్తుకు పునాది అని బాలల ప్రొటెఓన్ అధికారి షేక్ మీరా అన్నారు. శనివారం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థి దశలో ఆలోచన విధానం విద్యార్థి పాత్రపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు సమాంజలో ప్రతి ఒక్కరి విద్యార్థి ఆలోచన విధానం మార్పు రావాలని, ప్రతి ఒక్కరు భవిష్యత్తుపై లక్ష్యంతో చదువుకోవాలని, ప్రతి ఒక్కరు సమాజంలో ఉన్నత స్థాయిఒలో ఉండే విధంగా భవిష్యత్తు కార్యాచరణ చేసుకోవాలని చెప్పారు. పాఠశాల దశలో విద్యార్థి పూర్తిస్థాయిలో అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని, సమాజంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితుల గురించి ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని చెప్పారు. విద్యార్థినులకు సేఫ్ టచ్-అన్ సేఫ్ టచ్ గురించి, చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100 గురించి వివరించారు. ఈ కారనక్రమంలో కేజీబీవీ ఎస్ఓ సునీత రాణి, బాల రక్ష భవన్ అధికారి శ్రీలక్ష్మీ, ఉపాధ్యాయురాలు జ్యోతి, స్వాతి, విజయ నిర్మల, రేణుకా, టేస్లెంబేగం, రజిత, కవిత తదితరులు పాల్గొన్నారు.




# మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలి : పిడమర్తి రవి

కేతేపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. సెప్టెంబర్ 1 మాదిగల మేలుకొలుపు యాత్ర ప్రారంభించడం జరుగు తుందని శనివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తొలి ఎస్సి కార్పొరేషన్ చైర్మన్ మాదిగ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈకార్యక్రమంలో మాదిగ జెఎసి రాష్ట్ర నాయకులు గుర్రం కోటేష్, మాదిగ జేఏసి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు నక్క మహేష్, మాదిగ విద్యార్థి జెఎసి రాష్ట్ర కన్వీనర్ మీసాల మహేష్, మాదిగ జెఎసి రాష్ట్ర నాయకులు దేవరకొండ నరేష్, జెఏసి ఉస్మానియా యూనివర్సిటి అధ్యక్షులు జోగు గణేష్, మాదిగ జేఏసి రాష్ట్ర నాయకులు చిలుక సంతోష్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్‌ను పరామర్శించిన చిరుమర్తి

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త



బిఆర్ఎస్ పార్టీ నార్కట్పల్లి మండల యూత్ అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ అనారోగ్యం కారణంగా ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు.విషయం తెలుసు కున్న నకిరేకల్ మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య వెంకట్ గౌడ్ నివాసానికి వెళ్ళి ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. ఆయన వెంట స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎలక్షన్ కమిషనర్‌కు ఘన స్వాగతం పలికిన అధికారులు

నార్కట్‌పల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రిటైర్డ్ ఐఏఎస్ సి.పార్ధసారధి గత రెండు రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కర్నూలు, వైఎస్ఆర్ కడప, తిరుపతి,తిరుమల, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూర్, పల్నాడు మరియు తెలంగాణలోని నల్లగొండ జిల్లా సందర్శన పూర్తి చేసుకుని తిరుగు ప్రయాణంలో మండలంలోని వివేరా హోటల్ వద్ద టీబ్రేక్ కొరకు ఆగారు.ఆయనకు జిల్లా ఆర్‌డిఓ, మండల తహాశిల్దార్ , ఆరై మరియు ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు.



# పాఠశాలల్లో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

*చిట్యాల రూరల్, ఆగస్టు 24, ప్రభాతవార్త:*

శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలోని విజయవాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాల, ఏపూర్, చిన్న కాపర్తి గ్రామాల్లోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడి చిత్రపటం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దలొలికే గోపికమ్మల వేషధారణలో వచ్చి అలరించారు. బుడిబుడి అడుగుల కృష్ణులు పాఠశాలల్లో దర్శనమిచ్చారు. పాఠశాలలో నిర్వ హించిన సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమంలో చిన్నారులంతా ఐక్యంగా ఉండి ఉట్టి కొట్టారు. చిన్నారులు ఉట్టి కొడుతున్న దృశ్యాలు కనువిందు చేశాయి. దేశ సాంస్కృతిక, సాంప్రదాయాలను మరవకుండా పండుగలు సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు. శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతాన్ని ఉట్టి ప్రాముఖ్యతను విద్యార్థులకు వివ రించారు. ఉట్టి కొట్టిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో వెలిమినేడులో పాఠశాల ప్రిన్సిపల్ వలిగొండ శంకర్, కరస్పాండెంట్ అరూరి రాజు ఉపాధ్యాయులు స్వరూప, సంగీత, సుజాత,



స్రవంతి, మాధవి, ప్రవళిక, ఇందిర, సుమలత, కోనేటి యాదగిరి, యాకారి యాదయ్య, బండ శేఖర్, రమేష్, మమత, చిన్నకాపర్తిలో బొడిగె విజయ్ కుమార్, బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, స్వాతి, ఈరమల్ల, లూసిక, బెల్లకొండ రాజేశ్వరి, విద్యార్థులు ఆనంది, విన్ని క్రితిక్ష, వర్షిత, అఖిల, శివసాయి, మల్లికార్జున్, శ్రీనాథ్, విశ్వసాయి, మత్స్యగిరి తదితరులు పాల్గొన్నారు.

# దోమల స్వైర విహారం

*మొదటి పేజి తరువాయి*

బారిన పడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా 1740 గ్రామపంచాయతీలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు, నల్లగొండ జిల్లాలో 844 గ్రామ పంచాయతీలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఒక్కసారిగా దోమలు ముసరడంతో ప్రజలకు పాలు పోవడం లేదు. ఉదయం వేళల్లో సైతం దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. రాత్రి వేళల్లో పరిస్థితి అధ్వానంగా ఉంది. ఆల్ అవుట్, జట్ కాయిల్స్ తదితర మందులను దోమల నివారణకు వాడినప్పటికీ ఫలితం లేని పరిస్థితి నెలకొంది. ఎప్పుడు ఇంత తీవ్రంగా దోమల బెడదను ఎదురుకోలేదని ప్రజలు అంటున్నారు. వర్షాలు కురుస్తుండడంతో దోమలు తీవ్రత పెరిగింది. పట్టణాల విషయానికొస్తే పరిస్థితి మరోలా ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 19 మున్సిపాలిటీలు ఉన్నాయి. 419 వార్డులు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. 29 ఫాగింగ్ యంత్రాలు ఉండగా వాటిల్లో 6 యంత్రాలు రిపేర్‌కి వచ్చాయి. దీంతో పూర్తి స్థాయిలో దోమల మందు ఫాగింగ్ చేసేందుకు ఇబ్బందిగా మారింది. వార్డుల పరిధిలోని జనాభాకు అనుగుణంగా ఫాగింగ్ యంత్రాలు లేకపోవడంతో దోమల నివారణ ఇబ్బందిగా మారింది. పలు యంత్రాలు రిపేరుకు రావడం కూడా సమస్యగా తయారైంది. నల్లగొండ జిల్లాలో 8 మున్సిపాలిటీలు ఉన్నాయి. ప్రభ్తు/వము 35 ఫాగింగ్ యంత్రాలు మంజూరు చేయగా అందులో 8 యంత్రాలు రిపేరుకు వచ్చాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు ఉన్నాయి. 25 ఫాగింగ్ యంత్రాలు మంజూరు చేయగా 5 యంత్రాలు రిపేరుకు వచ్చాయి. అదనంగా ఫాగింగ్ యంత్రాలు కావాలని ఆయా మున్సిపాలిటీలో అధికారులు ప్రభుత్వానికి నివేదికలు పంపారు. మంజూరు కాకపోవడంఒత ఉన్న వాటితోనే దోమల నివారణ చర్యలు చేపట్టారు. ఒక్కొక్క మున్సిపాలిటీలో దోమల మందును ఫాగింగ్ చేసేందుకు నెలకు రూ.40వేల నుంచి రూ.50వేల వరకు ఖర్చు వస్తుందని మున్సిపాలిటీ అధికారులు పేర్కొన్నారు. దోమల మందు ఫాగింగ్ చేయడానికి పలు రసాయనాలు వాడాల్సి ఉంటుంది. ఈ క్రమంలో ఖర్చు వస్తుంది. అయినప్పటికీ ప్రజల నుండి వచ్చే విజ్ఞప్తుల మేరకు దోమల నివారణ చర్యలు తీసుకుంటున్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అధికారులతో, సిబ్బందితో సమావేశాలు ఏర్పాటు చేసి తగిన సూచనలు సలహాలు అందజేస్తున్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్‌ను ఉపయోగిస్తున్నారు. దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు చేపట్టారు. గ్రామాల్లో, మున్సిపాలిటీలో పరిధిలో జనాభాకు అనుగుణంగా ఫాగింగ్ యంత్రాలను కేటాయిస్తే పూర్తిస్థాయిలో దోమలను నియంత్రివచ్చని అధికారులు అంటున్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను పరిష్కరించాలంటే సరిపడా యంత్రాలు ఉండక తప్పదు. గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్మికుల కొరత కూడా తీవ్రంగా ఉంది. జనాభాకు అనుగుణంగా కార్మికులు లేకపోవడంతో పని భారం పెరిగి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మున్సిపాలిటీల్లో సైతం ఇదే పరిస్థితి నెలకొంది. దోమ కాటుకు గురై జ్వరాల బారిన పడుతున్న జనం వేల రూపాయలు వైద్య ఖర్చుల నిమిత్తం వెచ్చిస్తున్నారు. ఆర్థికంగా నష్టపోతున్నారు. సామాన్యుల పరిస్థితి అద్వానంగా తయారైంది. గ్రామాల్లో, పట్టణాల్లో దోమలు స్వైర విహారము చేస్తున్నందున నివారణ చర్యలు తీసుకొని జ్వరాల బారిన పడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# చిన్న తరహా లిఫ్ట్ ఇరిగేషన్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుకూలం

*మొదటి పేజి తరువాయి*

తర్వాత నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మండల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అనా న్నరు. రూ.80 కోట్లతో హుజూర్‌నగర్ నుండి మట్టపల్లి వరకు జాతీయ రహదారి తరహాలో డబల్ రోడ్డు నిర్మాణం చేస్తున్నామని, మఠంపల్లి నుండి గుండ్లపల్లి వరకు, చౌటపల్లి నుండి మేళ్లచెరువు వరకు రోడ్డు మంజూరు చేయడం జరిగిందని త్వరలో పనులు ప్రారంభించనున న్నట్లు ఆయన తెలిపారు. మండల అభివృద్ధి కోసం మండల పరిధిలో ఉన్న మేర పనులు పూర్తి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. రుణమాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, రైతుల





సంక్షేమం కోసం

కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేయడం లేదని విమర్శించడంలో పస లేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భూక్య మంజునాయక్, ఆదూరి కిశోర్‌రెడ్డి, సింగారపు సైదులు, గూడెపు శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రైతు రుణమాఫీపై ధర్నా చేయడం సిగ్గుచేటు

*నాగారం 24 ప్రభాతవార్త*



రైతు రుణమాఫీ విషయంపై బిఆర్ఎస్ పార్టీ ధర్నాలు నిర్వహించడం సిగ్గు చేటని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బయ్యం వెంకన్న శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. పది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి రైతు రుణమాఫీని గాలికి వదిలేసి కేవలం కొద్ది రైతులకు మాత్రమే రుణ మాఫీ చేసి జబ్బలు చరుచుకున్నారని ఎద్దేవా చేశారు. పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని ఆరు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసి చూపించారని కొనియాడారు. రుణమాఫీ కాని రైతులందరికి రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మర్చిపోవడం వారి మతిమరుపుకు నిదర్శనమని అన్నారు. గతంలో మీ ప్రభుత్వం చేసిన రుణమాఫీ వడ్డీకి సరిపోలేదని అన్నారు. రైతు కళ్లలో ఆనందాన్ని చూడడం కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. ఇకనైనా కళ్లు తెరిచి రైతుల సంక్షేమానికి మద్దతు ఇవ్వాలని లేకపోతే రానున్న స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు.

# రుణమాఫి వెంటనే అమలు చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త*



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు వెంటనే రైతులకు సేవింగ్ ఖాతాలో జమ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు ఎస్ఆర్.వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిపిఐ(ఎం) పార్ట ఆధ్వర్యంలో మండల వ్యవసాయ అధికారికి రైతులకు రెండు లక్షల రుణమాఫి చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు రుణమాఫి చేయాలని, విడతవారీగా పెట్టినా ఇప్పటికీ ఒక లక్ష రూపాయల లోపు కూడా తీసుకున్న వారికి మాఫీ కాలేదని, రైతులు బ్యాంకుల చుట్టూ తీరుగు తున్నారని , అధికారులు తమ చేతులలో ఏమీ లేదని వ్యవసాయ అధి కారులను అడగాలని తీప్పుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వైపు వ్యవసా సీజన్ ప్రారంభమయి పెట్టుబడులు అందక, లోన్లు దొరకక ఇబ్బం దులు పడుతున్నారని అన్నారు.తక్షణమే రుణమాఫిని రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజి వైస్ ఎంపిపి కల్లూరి యాదగిరి, మండల కమిటి సభ్యులు చింతపల్లి బయ్యన్న, కొప్పు శ్రవణ్, దండు రవి, అర్ధం శ్రీనివాస్, అంతటి సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్య భారత్ దిశగా కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త*

విద్యార్థులు ప్రకృతి సిద్ధంగా జీవించి అనారోగ్యాల పాలు కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, తద్వారా సంపూర్ణ ఆరోగ్య భారత్ దిశగా కృషి చేయాలని ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ , మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి విద్యార్థులకు సూచించారు.శనివారం మండలంలోని నార్కట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రకృతి జీవన విధానం పై విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహించి ప్రకృతి జీవన విధానం గురించి వివరించి విద్యార్థులు ప్రకృతి సిద్ధంగా జీవించి ఆరోగ్యంగా ఉండాలని , అనారోగ్యాల పాలవకుండా మనల్ని మనం కాపాడుకోవాలని అన్నారు.మనం ఏ ఆఆరం తినాలలి, ఎలా జీవించాలి అనే అంశాలను వివరించారు.విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని మరో ట్రైనర్ కన్నెబోయిన నర్సింహ్మ వివరించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి, జానకిరాణి, సుధాకర్ రెడ్డి, మంజుల, లక్ష్మి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వ్య.కా.సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

## - వ్య.కా.సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్

*హుజూర్‌నగర్‌రూరల్ ఆగష్టు 24 ప్రభాతవార్త*

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ఆగష్టు 26, 27, 28 తేదీలలో హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్నాయని ఈ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ పి లుపునిచ్చారు. శనివారం హుజూర్‌నగర్ మండలపరిధిలోని అమరవరం గ్రామంలో నిర్వహించిన వ్యవసాయ కార్మిక సంఘం హుజూర్‌నగర్ మండల కమిటి సమా వేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ వ్యవసాయ కుటుంబాలను ఆదుకోవడం కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సరానికి రూ.12 వేలు ఇస్తామ ని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడుస్తున్నా నేటికీ ఎన్నికల వాగ్దానం అమలుకు నోచుకోలేదని ఎన్నికలలో ఇచ్చిన హామీ ల్లో భాగంగా వ్యవసాయ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములలో సొంత స్థల ం లేని లక్షలాది మ ంది పేదలు గుడిసెలు వేసుకొని నివసిస్తుంటే గుడిసెలు తొలగించి వారిపైన తప్పుడు కేసులు పెట్టి జైల్లో వేస్తున్నారని ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే పేదలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. 2012 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత ్వం వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచడం కోసం కనీస వేతన జీవోను తీసుకు రావడం జరిగిందని, రెండు సంవత్సరాలకు ఒక సారి వేతన జోవోను సవరించి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వేతన



జివోను సవరించి రోజు కూలీ రూ.600 ఇసా ్తమని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలు నమ్మి వ్యవసాయ పేదలంతా కాంగ్రెస్‌కు ఓటు వేశారని, కానీ నేటికీ ఆ జివోను సవరి ంచలేదన్నారు. కొత్త జివోను తీసుకు వచ్చి వెంటనే కొత్త వేతన జివోను అమలు చేయాలని కోరారు. ఉపాధి హామీ చట్టానికి రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా నామమాత్రం కేటాయింపులతో చేతులు దులుపుకున్న కే ంద్ర ప్రభుత్వ విధానాలపై దేశవ్యాప్త ఉద్యమాలకు వ్యవసాయ కార్మికులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడానికి వ్యవసాయ రంగం లో పని చేస్తున్న కార్యకర్తలకు మరింత అవగాహన పెంచడం కోసం ఈనెల 26, 27, 28 తేదీలలో హైద్రాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మికసంఘం అధ్యక్షుడు షేక్ సైదా, తెలంగాణ రైతు సంఘ ం జిల్లా కమిటి సభ్యులు పిన్నపురెడ్డి వెంకటరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు షేక్ మీరా, వెంకటేశ్వర్లు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ అలవాటుతో జీవితాలు నాశనం చేసుకోవద్దుః ఎంపీడీవో సుజాత

*హాలియా, ప్రభాతవార్త. అగస్టు 24ః*



డ్రగ్స్ వాడి యువకులు తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని అనుముల మండల ఎంపీడీవో సుజాత అన్నారు. శనివారం డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ అనుముల మండల మహిళా సమాఖ్య అద్వర్యంలో హాలియాలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ మత్తు పదార్ధాలైన గంజాయి నుంచి యువకులు మేల్కొని దూరంగా ఉండాలని మన పరిసరాల్లో ఎవరైనా సేవిస్తున్నట్లు మీదృష్టికి వస్తే మాకు సమాచారం అందించాలని తెలిపారు మెరుగైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా మత్తు పదారాన్ధలపై అవగాహన కల్పించిన అవశ్యకత ఉందన్నారు. అనంతరం మహిళకు రక్త పరీక్షలు, బీపీ, షుగర్, ఫీవర్ టెస్టలను చేయించారు. కార్యక్రమంలో ఏపీఎమ్ కళావతి, ఏపీవో ప్రవీణ్, చారి, సైదయ్య, రామస్వామి, సీసీలు విజయలక్ష్మి, కోశాదికారి ధనమ్మ, డాక్టర్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నిషియన్ నందిని, అయా గ్రామాల సంఘాల అధ్యక్షులు, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడుపై ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ

## ...పలు సమస్యలు పరిష్కారం

*మునుగోడు,24ఆగష్టు,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని కరెంట్ ఆఫీస్ 2వ వార్డులో ఇటీవల కురుస్తున్న వర్షాలకు రోడ్ల వెంట నీరు నిలిచి మురికి కూపంగా మారడంవల్ల దోమలు,ఈగలతో ప్రజలకు రోగాలు వ్యాపించే అవకాశం ఉందని గ్రామస్తులు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మునుగోడు గ్రామ పంచాయతీ కార్యదర్శిని ఆదేశించగా, శనివారం పలు వీధులగుండా మట్టి పోయించి నీరు నిల్వ లేకుండా చేశారు.అదేవిదంగా సానబండ రోడ్డునుండి మునుగోడు-చండూరు





వెళ్లడానికి రోడ్డు మార్గంలో ఇటీవల కురుస్తున్న వర్షాలకు గంతలమయంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నామని సానబండ గ్రామస్తులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేయగా, వారి కోరిక మేరకు గుంతలమయంగా మారిన బిటి రోడ్డుకు మట్టిని పోయించి చదును చేయించారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో పలు సమస్యల పరిష్కారం జరిగిందని కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మాజి అధ్యక్షులు పాల్వాయి జితేందర్‌రెడ్డి,మాజి కోఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్వాయి చెన్నారెడ్డి, సాగర్ల లింగస్వామి, యాట రామస్వామి, దుబ్బ ప్రభాకర్, చిలుముల రాజు,గ్రెగోరి,గ్రామ పంచాయతీ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

*నాగార్జునసాగర్ 24 ప్రభాతవార్త*



నాగార్జునసాగర్ హిల్ కాలనీలోని న్యూ కిడ్స్ పబ్లిక్ స్కూల్లో శనివారం నాడు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం నం ౖసింహ, ఉపాధ్యాయులు నాగరాజు, మంగాదేవి, హుస్సేన్ బి, నాగమణి, హసీనా, మల్లిక, పాపమ్మ, నిహారిక, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ పర్యటనను విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

*భువనగిరి ప్రభాతవార్త:*



జిల్లాలో ఈనెల 27, 29వ తేదీలలో గౌరవ రాష్ట్ర గవర్నర్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో సమావేశమై రాష్ట్ర గవర్నర్ పర్యటన ఏర్పాట్లను సమీక్షించారు. గౌరవ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవ్ వర్మ 27వ తేదీ మంగళవారం ఉదయం 8 గంటలకు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుంటారని, అనంతరం ములుగు, వరంగల్, జనగాం జిల్లాల పర్యటనకు వెళతారని తెలిపారు. తిరిగి ఈనెల 29న మధ్యాహ్నం 2.20 గంటలకు జైన దేవాలయాన్ని సోమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటారని తెలిపారు. సాయంత్రం 3 గంటలకు బయలుదేరి 3:30 గంటలకు స్వర్ణగిరి ఆలయాన్ని సందర్శించుకుంటారని, 4:15 గంటలకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా అధికారులను కలుస్తారని, 5:15 గంటలకు కలెక్టరేట్ కార్యాలయంలో రచయితలు, కళాకారులు, ప్రముఖులు, రాష్ట్ర జాతీయ అవార్డు గ్రహీతలను కలుస్తారని తెలిపారు. జిల్లా అధికారులు తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా నిర్వహించి గవర్నర్ పర్యటనను దిగ్విజయంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే

*ఆలేరు ఆగస్టు 24 ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పధ:కాలు అందేలా కృషి చేస్తుం దని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శని వారం రోజున పట్టణ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గం 8 మండలలకు చెందినలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ 27, సీఎం రిలీఫ్ ఫండ్ 96, లబ్ధిదారులకు చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని మొదటి స్థానంలో నిలిపేందుకు ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ అధ్యక్షులు ఆడెం సంజీవ రెడ్డి, మండల అధ్యక్షులు కంద్రాజ్ వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, కౌన్సిలర్ చింతపణ్ణి సునీత శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళ అధ్యక్షులు నీలం పద్మ, కుళ్ళ నర్సింహులు, చిక్క శ్రవణ్, ముదిగొండ శ్రీకాంత్, మల్లెల శ్రీకాంత్, అంగడి ఆంజనేయులు, జహంగీర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

*కొండమల్లేపల్లి, ఆగస్టు 24 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల సమాఖ్య ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది. జిల్లా గ్రామీణా భివృద్ధి అధికారి శ్రీ శేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై యువత, విద్యార్థులు ఎవరు కూడా చెడు వ్యసనాలు అయిన గంజాయి, డ్రగ్ ్స వాడొద్దు. జీవితాలు, ఆరోగ్యం పాడు చేసుకోవద్దని తెలియజేయడం జరిగింది. తదానంతరం మండల మహిళా సమాఖ్య సమావేశంకు హజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్లు అయిన పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకం, నూతన వ్యాపారాలు మొదలుగునవి సెప్టెంబర్ నెల వరకు గ్రౌండింగ్ పూర్తి చేయాలన్నారు. బ్యాంకులు స్త్రీనిధి లోన్లు ఇప్పించి సంఘాల సభ్యులకు ఆదాయ అభివృద్ధి కల్పించి అదనపు ఆదాయం కల్పించాలన్నారు. అనంతరం మండల సమాఖ ్య ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార ్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి, ఏపీఎం శ్రీనివాస్, ఎంపీవో నర్సింహ్మారావు, ఏపీవో రాంచందర్ నాయక్, అధ్యక్షురాలు మమత, సీసీలు రమేష్, రవి, ఎస్ ఎన్‌ఏఎం మతిన్, ఇసిరాజు సెక్రటరీ, డాకునాయక్, విఓఏలు రాజు, సంధ్య, సరిత, శారద, అనీఫా, స్వామి, బాబు,శ్రీరాములు, లింగమ్మ పాల్గొన్నారు.



# ఎరువుల విక్రయాలలో పారదర్శకతను పాటించాలి

## -మండల వ్యవసాయాధికారి సైదానాయక్

*మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త*



రైతులకు విక్రయించే కాంప్లెక్స్ ఎరువులతో పాటు యూరియా విక్రయాలపై పారదర్శకత పాటించాలని మిర్యాలగూడ మండల వ్యవసాయాధికారిధిరావత్ సైదానాయక్ అన్నారు. శనివారం స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ ప్రస్తుత ఖరీఫ్ సీజన్కు అవసరమైన ఎరువులపై ముందస్తుగా రూపొందించిన కార్యాచరణ మేరకు యూరియాకొరత లేదని, డిమాండ్ కనుగునంగా సప్లై అయిందని, ఎరువుల విక్రయాలను ఈపాస్ మిషన్ ద్వారానే జరపాలని, కృత్రిమ కొరత సృష్టిస్తే సహించేదిలేదన్నారు. ఎరువుల కొరకు రైతులు సమీపంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలను సంప్రదించాలన్నారు. అయన వెంటసీఈఓ మచ్చ లచ్చయ్య, ఏఈఓలు షఫీ, రమేష్నాయక్లున్నారు.

## తీన్మార్ మల్లన్నకు మంత్రి విస్తరణలో అవకాశం కల్పించాలి

### -రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త*



జనాభాలో అత్యధికంగా ఉన్న బిసిలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంక్గానే వాడుకుంటున్నాయని, బిసిలకు సముచితస్థానం కల్పించడంలోప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. శనివారం స్థానికంగాఅయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రప్రభుత్వంలో త్వరలో జరగనున్న మంత్రివర్గ విస్తరణలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు అవకాశం కల్పించాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చట్ట సభల్లో విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో బిసిలు ముందుండాలని నిత్యం ప్రశ్నించే గొంతుకను గౌరవించిబిసిల తరుపున మల్లన్నను మంత్రివర్గంలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసి యువజన సంఘం అధ్యక్షులు చిలుకల మురళీయాదవ్, నర్సింహా, గంగాధర్, మహేశ్వరవు నరేష్, శైలేందర్తదతరులు పాల్గొన్నారు.

## నూతన భూ చట్టాలపై కలెక్టర్ వినతిపత్రం అందజేసిన బీసీ నేత జాకంటి ప్రవీణ్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారానికై నూతన ఆర్ఓఆర్-2024 ముసాయిదా బిల్లుపై ప్రజా అభిప్రాయ సేకరణకు అవకాశం ఇచ్చిన నేపథ్యంలో శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన చర్చా గోష్టి కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాకంటి ప్రవీణ్ కుమార్ కలెక్టర్ హనుమంతు జెండగే కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత జాకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాంతంలో రైతాంగం ఎదుర్కొంటున్న పలు భూసమస్యలకు నూతన చట్టంలో పరిష్కారం చూపాలని కోరారు. భూ సమస్యల పరిష్కారానికి సమగ్ర భూ సర్వే చేపట్టాలని కోరారు. అదేవిధంగా భూ పట్టాలపై రైతులకు అవగాహన కల్పించుట కోసం గ్రామీణ స్థాయిలో రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేయాలని, జమాబంధీ వ్యవస్థను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గ్రామంలో గ్రామ నక్షలు, టిపిన్లు, సేత్వార్లు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సాదా బైనమా భూములకు శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్నారు. నూతన ముసాయిదా చట్టంపై ప్రజాభిప్రాయ సేకరణకు మరో నెల రోజుల గడువు పెంచాలని కోరారు.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు

*తుర్కపల్లి, ప్రభాతవార్త :*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధా వేషధారణలతో అందరిని అలరించారు. అనంతరం శ్రీకృష్ణ, రాధా వేషధారణలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపల్ ఆలేటి భాస్కర్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, శైలజ, లావణ్య, కల్పన, శిరీష, రాజేశ్వరి, జాకియా, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వసతి గృహాల్లో మెను పాటించాలి

### -సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

*గుండాల ప్రభాతవార్త:*



ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఉదయం పూట రాగిజావ, పాలు, అరటిపండ్లు, గుడ్లు సాయంత్రం చిరుధాన్యాలు, స్నాక్స్ మొదలైన పౌష్టికాహారం అందించాలని సీపీఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం గుండా బీసీ బాలుర వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెండింగులో ఉన్న కాస్మోటిక్ బిల్లులు ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్న ప్రస్తుత తరుణంలో వసతి గృహము చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని, పని చేయని ఫ్యాన్లకు మరమ్మత్తులు చేసి కిటికీలకు జాలీలు అమర్చాలని స్థానిక వార్డెన్ కిరణ్ కుమార్ను కోరారు. గుండాల వసతి గృహము చుట్టూ ప్రహరీ గోడ లేక కోతులు, కుక్కల బెడద ఎక్కువైందన్నారు. ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు వెంటనే స్పందించి ప్రహరీ గోడ నిర్మాణానికి తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.




## విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నతస్థాయికి ఎదగాలి

### డాక్టర్ ప్రశాంత్

*మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త*



విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదివి నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని డాక్టర్ ప్రశాంత్ అన్నారు. శనివారం పట్టణంలోని డాక్టర్ ప్రశాంత్దంత వైద్యశాలలో డాక్టర్ శిరీషతో కలిసి వ్యాసరచన పోటీల్లో విజేతలైనవిద్యార్థులకు జ్ఞాపికలను, పతకాలను అందజేశారు.అనంతరం డాక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ విద్యార్థులు నవ సమాజ నిర్మాతలుగాఎదగాలని, విద్యార్థి దశ నుంచే పతనాభిరుచులను మెరుగువరుచ్చుకోవాలన్నారు. విద్యార్థుల్లో దాగి వున్న ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్షేక్, ప్రిన్సిపల్ జయరాజన్, కరస్పాండెంట్ శ్రీపతి శ్రీనివాస్, శంకర్, కాతోజు సైదులు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు

### బెల్ట్షాపుపై దాడి: బీర్బాటిళ్లు స్వాధీనం

### -మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్కుమార్

*మిర్యాలగూడ, అగస్టు 24 ప్రభాతవార్త*



మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం శివారు గణేష్నగర్లోని టీస్టాల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తున్న రాము టీ స్టాల్పై శనివారం తెల్లవారుజామునపోలీసులు అకస్మికంగా దాడి చేసి మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయనమాట్లాడుతూ పలు బ్రాండ్లకు చెందిన 91 బీర్బాటిళ్లను స్వాధీనం చేసుకొని నిందితుడు రమావత్ అశోక్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా మద్యం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## కూలిన పెంకటిల్లు

*ఆలేరు ఆగస్టు 24 ప్రభాతవార్త:*



గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన కొరుటూరి సత్తమ్మ పెంకటిల్లు శుక్రవారం రాత్రి కూలింది. ఇల్లు కూలిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని స్థానికులు అన్నారు. సుమారు రూ.లక్ష ఆస్తి నష్టం జరిగినట్లు ఇంటి యజమానులు తెలిపారు. నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# గద్దర్ గాన స్మరణ సభను విజయవంతం చేయాలి



**అనంతుల మధు**

మోతె,24ఆగష్టు,(ప్రభాతవార్త):

సూర్యాపేటలోని శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో జరుగబోయే గద్దర్ గాన స్మరణ సభను విజయవంతం చేయాలని తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల మధు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ గద్దర్ జీవితం మొత్తం పీడిత ప్రజల కోసమే జీవించారని,పేద ,పీడిత ప్రజలను. తెలంగాణ ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర పోషించారని,మలి దశ తెలంగాణ ఉద్యమంలో తన ఆట పాటలతో పీడిత ప్రజలను చైతన్యం చేస్తూ దోపిడి పాలకులపై తన ధిక్కార స్వరాన్ని వినిపించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ త్యాగాన్ని స్మరించుకుంటూ ఏపూరి సోమన్న ఆధ్వర్యంలో సూర్యాపేటలో ఈ నెల 28న జరిగే గద్దర్ గాన స్మరణ సభకు విద్యార్థులు, యువత, మేధావులు, ఉద్యమకారులు, కళాకారులు,అన్ని రంగాల ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రహమత్ పాషా, రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనిగా సంతోష్‌రెడ్డి,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పోరెళ్ల విప్లవ్ కుమార్,ప్రజా సంఘాల నాయకులు ఉపేందర్, బాషిపంగు సునీల్ , సురేష్, సందీప్, వెంకటేష్,నగేష్,తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం అందించిన గోపికృష్ణ

పెన్‌పహాడ్,24ఆగష్టు,(ప్రభాతవార్త):

మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు దొంగరి గోపికృష్ణ తన ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు.గ్రామానికి చెందిన మామిడి సత్యనారాయణ,రేణుక కుమార్తె గీత వివాహాన్ని జరిగించగా, ఇప్పటికే గ్రామంలో బీదకుటుంబాల్లో ఎవరింట్లో ఆడపడుచు వివాహం జరిగినా ,ఎవరింట్లోనైనా విషాదం సంభవించినా 10వేల రూపాయలను అందిస్తున్న క్రమంలో సత్యనారాయణ కుటుంబానికి కూడా తాను గ్రామానికి ఇచ్చిన మాట ప్రకారం పదివేల రూపాయలను అందించారు. తన తాత ,తండ్రి పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించేవారని,అదేబాటలో తాను బీద కుటుంబాల ఆడపడుచుల వివాహానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందని అన్నారు.తాను ఏదో ఆశించి ఈ ఆర్థిక సహాయం చేయడం లేదని కేవలం పేదకుటుంబాలకు చేయూతనందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గోపికృష్ణకు సత్యనారాయణ కుటుంబంతో పాటు గ్రామానికి చెందిన పలువురు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రాయిల వంశి,మామిడి రాఘవయ్య, మామిడి రాములమ్మ,మామిడి రవి,సురభి గంగయ్య,తదితరులు పాల్గొన్నారు



# శ్రీసాయి నందినిబేకరీని ప్రారంభించిన తూముల సురేష్‌రావు

పెన్‌పహాడ్,24ఆగష్టు,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి నందిని బేకరీని శనివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా బేకరీ యజమాని భూక్య నాగరాజు సురేష్‌రావును శాలువాతో సత్కరించారు. అనంతరం సురేష్‌రావు మాట్లాడుతూ చక్కటి రుచికరమైన నాణ్యతతో కూడిన బేకరీని ప్రారంభించడం సంతోషంగా ఉందని, మంచి నాణ్యతను పాటిస్తూ బేకరీ ఉత్పత్తులను ప్రజలకు అందించాలని సూచిస్తూ వ్యాపారంలో మంచి అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.బేకరీ యజమాని నాగరాజు మాట్లాడుతూ అన్ని రకాల బేకరీ అయిటమ్స్ ,స్వీట్లు,కేక్స్ మంచి నాణ్యతతో తమ వద్ద లభిస్తాయని , తామే స్వంతంగా తయారు చేస్తామని ,వ్యాపారాభివృద్ధికి ప్రజలంతా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూక్య సందీప్, ఒగ్గు రవి, ఒగ్గు సైదులు, చనగాని సైదులు, ఒట్టు చార్లెస్, పేరూరి వెంకటేష్,యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌వోలకు శిక్షణ

పెన్‌పహాడ్,24ఆగష్టు,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ తహసీల్దార్ లాలు నాయక్ ఆధ్వర్యంలో బిఎల్‌వోలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ రమేష్ బిఎల్‌వోలకు అవగాహన కల్పించారు. బిఎల్‌వోలు ఇంటింటి సర్వే చేయాలని,కొత్త ఓటర్‌లను గుర్తించి ఓటు హక్కు నమోదు చేయాలని,మరణించిన ఓటర్స్ ఉన్న చోట తొలగించాలని సూచించారు. 28 ఆగష్టు నుండి అక్టోబర్ 18 వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట తహసీల్దార్ శ్యాం సుందర్‌రెడ్డి,ఆర్ఐ రంజిత్‌రెడ్డి,ఆయా గ్రామాల బిఎల్‌వోలు పాల్గొన్నారు.

# మంచినీటి టాయంకు నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

మోత్కూర్ (ప్రభాతవార్త):

శనివారం మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా మంజూరైన రూ.12కోట్లతో జిల్లా పరిషత్ హై స్కూల్లో మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డీఈ మనోహర, ఏఈ సురేష్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త

# పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మోతె,24ఆగష్టు,(ప్రభాతవార్త):



శ్రీకృష్ణాష్టమి వేడుకలు మోతె మండల పరిధిలోని రావిపహాడ్ ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు గోపికల వేషధారణలతో అలరించారు.అనంతరం గోపికలతో కలిసి కృష్ణుని వేషధారణలతో ఉన్న చిన్నారులు ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరమేష్,ఉపాధ్యాయులు పాపిరెడ్డి, నాగరాజు, నరసింహారెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగార్జున పాఠశాలలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

నూతనకల్,24ఆగష్టు,(ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషధారణలను ధరించి ప్రదర్శించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు చేసిన ప్రదర్శనలు చూపరులను ఎంతగానో అలరించాయి.అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవభావాలను పెంపొందించడంతోపాటు ,ఆధ్యాత్మిక భావనలను తెలియజేసే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న ,మతిన్,యశ్వంత్, రాజేశ్వరి, సైమ్య,మౌనిక,రాజేశ్వరి,నవ్య,అనూష,ప్రియాంక, సునీత, ప్రియాంక, హేమలత,యాస్మిన్, పావని,తదితరులు పాల్గొన్నారు.

# దశదిన కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

మోతె,24ఆగష్టు,(ప్రభాతవార్త):

బిఆర్ఎస్ మోతె మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ తండ్రి శీలం లింగయ్య యాదవ్ దశదిన కర్మ కార్యక్రమంలో కోదాడ మాజి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వర్‌రావు, మండల యూత్ అధ్యక్షులు షేక్ జానీపాషా,మండల నాయకులు,సొసైటీ చైర్మన్‌లు, మాజి సర్పంచ్‌లు,మాజి ఎంపిటిసిలు,బిఆర్ఎస్ మండల నాయకులు,కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

**వలిగొండ ప్రభాతవార్త :**

సంక్షేమ హస్టళ్ళ సంరక్షణ, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్‌యాత్ర జిల్లా వ్యాప్తంగా సాగుతున్న యాత్ర భువనగిరి పట్టణంలో శుక్రవారం ప్రారంభమై యాదగిరిగుట్ట మీదుగా పులిగిల్ల వలిగొండ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు పూలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ .. జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలన్నారు.అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ మోడల్ స్కూల్‌లను అభివృద్ధి వైపు నిడిస్తున్నామని, చెబుతున్న ప్రభుత్వాలు కపట ప్రేమలు చూపిస్తున్నారన్నారు. మరమ్మత్తులకు గురైన పాఠశాలలకు మరమ్మత్తులు నిర్వహించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, స్కావెంజర్ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ యాత్ర జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో కళాశాలలో గురుకులాలు తిరుగుతూ సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ వినతిపత్రం ఇస్తామని,



అదేవిధంగా సమస్యలు పరిష్కరించేంత వరకు పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చింతల శివ, ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కవిడే సురేష్, ఈర్ల రాహుల్, తీగుళ్ళ శ్రీనివాస్, సైకిల్‌యాత్ర బృందం సభ్యుడు, మండల నాయకులు బుగ్గ ఉదయ్, కిరణ్, మైసోళ్ళ నరేందర్, ఎండీ ఫర్దిన్, అజిత్, మనోజ్, సాయి, ఒంటి లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలి

**తుర్కపల్లి, ప్రభాతవార్త :**

రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్‌లో ఎస్సైకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్లమెంట్ ఎన్నికల సంరద్భంగా 21 ఏప్రిల్‌లో భువనగిరి బహిరంగ సభలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని శ్రీయాదాద్రి లక్ష్మీనరసింహాస్వామి వారి మీద ప్రమాణం చేసి మాట తప్పారని అన్నారు. రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని ,ఇటు రైతులను, ఇటు దేవుణ్ణి మోసం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీవైస్ చైర్మన్ ధనావత్ బిక్కునాయక్, మాజీ ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, మాజీ ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, కో.ఆప్షన్ సభ్యుడు



రహమ్ షరీఫ్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, మండల సెక్రటరి జనరల్ సాగర్ల పరమేష్‌యాదవ్, నాయకులు ఐలేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విఫ్‌కు వినతిపత్రం అందజేత

**ఆలేరు ఆగష్టు 24 ప్రభాతవార్త:**

గతంలో బహదూర్‌పేట ఉన్న గ్రామపంచాయతీని మున్సిపల్‌లో 6వ వార్డు బహదూర్ పేటను విలీనం కావడంతో ప్రజలు వ్యతిరేకిస్తూ గ్రామపంచాయతీగా కావాలని కోరుతూ ఆలేరు నియోజకవర్గం స్థాయి కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్య హాజరైన సందర్భంగా శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బహదూర్ పేట మాజీ పాల సంఘం చైర్మన్ దొంతుల నరేష్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహదూర్ పేటలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలు అధికంగా ఉన్నాయని, జాతీయ ఉపాధి పథకం లేకపోవడంతో ఉపాధి లేకుండా పోయిందని, కేవలం మున్సిపల్‌లో ఇంటిపన్ను, నల్లపన్ను, పన్నులు వసూలు చేయడం వరకే పరిమితమైందని, గ్రామపంచాయతీగా ఉన్నపుడే అభివృద్ధి జరిగిందని, కానీ



మున్సిపల్ ఏర్పడిన ఐదు సంవత్సరాలు అయినా కూడా ఎక్కడి వేసిన గొంగడి అక్కడే ఉందని, అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నామని పేర్కొన్నారు. మున్సిపాలిటీ వద్దు గ్రామపంచాయతీ ముద్దు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వట్టిపల్లి సిద్దిరాజు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కమ్మంపల్లి శ్రీరాములు, కుళ్ళ నర్సింహులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించాలి

**ఎస్ఎఫ్ఐ**

**మోటకొండూర్,ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిబాపూలే బిసి బాలికల గురుకుల పాఠశాలకు స్థలాన్ని ఏర్పాటు చేసి సొంత భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు అన్నారు. ప్రభుత్వ విద్య పరిరక్షణకై సంక్షేమ హాస్టల్ సంరక్షణకై ఎస్ఎఫ్ఐ సమరభేరి సైకిల్ యాత్రలో భాగంగా శనివారం మండల కేంద్రానికి రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్నటువంటి మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల హాస్టల్‌లో మొత్తం 600 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రహారిగోడ లేక విద్యార్థులు భయబ్రాంతులకు గురవుతున్నారని, విద్యార్థులు ప్రహారీ గోడ లేకుండా విద్యార్థులు ఎలా విద్య అభిర్ధిస్తారని అన్నారు. మండల కేంద్రంలో ఉన్నటువంటి ఎస్సీ వసతి గృహంలో మండల తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, శబరి స్టార్ తహసిల్దార్ కార్యాలయం వల్ల హాస్టల్ విద్యార్థులకు చాలా ఇబ్బంది కలుగుతుందని, మండలంలోని అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని, ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్‌లో ఏర్పాటు చేసిన తహసిల్దార్ కార్యాలయాన్ని తొలగించి బయట కార్యాలయం ఏర్పాటు చేయాలని, లేనియెడల విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ సైకిల్ యాత్ర బృంద సభ్యులు శ్రీనివాస్, రాహుల్, నాగరాజు, మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




## యాద్రాద్రి భువనగిరి వార్త

# సీఎం రేవంత్‌రెడ్డిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై యాదగిరిగుట్ట సీఐ రమేష్‌కు బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ .. భువనగిరిలో జరిగిన బహిరంగ సభ ప్రసంగంలో ఎ.రేవంత్‌రెడ్డి మే 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో, ఏప్రిల్ 21న యాదగిరిలక్ష్మీనరసింహాస్వామి దేవస్థానం వద్ద రైతులందరికి రూ.2లక్షల రుణమాఫీ పూర్తిగా చేస్తానని ప్రతిజ్ఞ చేశారని, కానీ అమలు చేయడంలో విఫలమయ్యారని, దీంతో భగవంతుని భక్తుల మనోభావాలు, విశ్వాసం, మతపరమైన మనోభావాలు దెబ్బతీశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు ఓటు వేశాక, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని మరిచారని, కావున లక్షలాది మంది ప్రజలను మోసం చేయడం కారణంగా ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ శాఖ యాదగిరిగుట్ట సెక్షన్‌లో పదోన్నతుల పంట

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



శనివారం యాదగిరిగుట్ట సెక్షన్ కార్యాలయంలో డీఈఈగా పదోన్నతి పొందిన ఆలేరు ఏడీఈ సూర్యనాయక్, నూతనంగా ఏఎల్ఎంగా పదోన్నతి పొందిన జేఎల్ఎంలు ఎన్.బాలచారి, కే.నరేష్, వీ.నవీన్, టీ.బాల నర్సింహులు, బీ.బాలకృష్ణ, పీ.తిరుపతి, ఏ.రాజులను యాదగిరిగ్టు సెక్షన్ ఆఫీసర్ ఏఈ, ఎంవీ సురేంద్రనాయుడు, సెక్షన్ స్టాఫ్ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏడీఈ సూర్యనాయక్ మాట్లాడుతూ .. అసిస్టెంట్ లైన్‌మెన్‌గా పదోన్నతి పొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. విద్యుత్ మరమ్మత్తులు చేసే సమయంలో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తగు పరికరాలను వాడుతూ సురితంగా పనులు చేయాలని సూచించారు. అలాగే నిరంతరం విద్యుత్ సరఫరాకు ఎటువంటి అంతరాయం కలిగిన తక్షణమే స్పందించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

**రాజాపేట, ప్రభాతవార్త :**

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ఆర్కాల తిరుపతిరెడ్డి కుమారుని వివహం శనివారం జరగగా మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల టీఆర్ఎస్ నాయకులు చల్లూరు గ్రామ టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు వెంట ఉన్నారు.



# వైభవంగా శ్రీవెంకటేశ్వరుని పల్లకీ సేవలు



**మేళ్ళచెరువు ఆగష్టు 24 ప్రభాతవార్త**

స్థానిక శ్రీగోదా భూనీళ సమేత వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ ంలో శ్రావణ శనివారం సందర్భంగా పల్లకీ సేవలు, శ్రీవిష్ణు సహస్రనామ పారాయణములు, సహస్రనామ అర్చనలు, పంచామృత అభిషేకములు, హారతులు, దైవ నామస్మరణ భజనలు, అన్నప్రసాద వితరణ, గుడి సేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నరగిరినాధుని రంగభట ్టరాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బిసి గురుకులంలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

**నేరేడుచర్ల ఆగష్టు 24 ప్రభాతవార్త**



మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల రెసిడెన్షియల్ బాలికల పాఠశాల, కళాశాల (గుడుగుండ్లపాలెం), నేరేడుచర్ల మండలంలోని



రామగిరిలో వివిఆర్ స్కూల్లోనిర్వహిస్తున్న పాఠశాల, కళాశాలలోని బాలికలు, విద్యార్థులతో కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థినిలు గోపికల వేషధారణ అలంకరించి నృత్యాలు ప్రదర్శించారు. అనంతరం ఉట్టి కొట్టి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థుల వేషధారణ, వేసిన నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ కార ్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కె.అనుకర్ణిక, ఉపాధ్యాయుల బృందం, వార్డెన్లు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**- గోపిక, కృష్ణుడి వేషధారణల్లో అలరించిన చిన్నారులు**

**- ఉట్టి కొట్టి ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు**

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్ పట్టణంలోని పెరల్ ఇనిఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాల, గ్రీన్ ఉడ్, శ్రీచైతన్య టెక్నో పాఠశాలల్లో శనివారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు గోపిక, కృష్ణుడు వేషధారణలో అందరినీ అకట్టుకున్నారు. అనంతరం ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్ల మాట్లాడుతూ శ్రీకృష్ణుడి జన్మ వృత్తాంతాన్ని, ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్రమంతోపాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.



ఈ కార్య క్రమాలలో పెరల్ ఇనిఫినిటి పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డి.సి.ప్రకాశ్, పాఠశాల ప్రిన్సిపాల్ మురుగన్, గ్రీన్ ఉడ్ పాఠశాల చైర్మన్ తుమ్మలుర్థ మద్రెడ్డి, డైరెక్టర్ సరిత, కరస్పాండెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారెడ్డి, చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ వెంకట రామారావు, ఉపాధ్యాయులు సంధ్య, నాగకన్య, నాగమల్లీశ్వరి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సూపర్ కిడ్ ఉపాసనకు ఘన సన్మానం

**నేరేడుచర్ల ఆగష్టు 24 ప్రభాతవార్త**

రెండున్నర సంవత్సరాల వయస్సులోనే ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అంతర్జాతీయ సూపర్ లాలెంటెడ్ కిడ్ అవార్డు, తెలుగు బుక్ ఆఫ్ రికార్డు, గిన్నీస్ బుక్ రికార్డు పరిశీలనలో ఉన్న శ్రీరంగం ఉపాసనకు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం లయన్ స్క్లబ్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ సభ్యుడు గుండా రామ్మూర్తి మనవరాలు ఉపాసన విద్యార్థిని, విద్యారు్థల సమక్షంలో చిన్నారి ఉపాసన ప్రజ్ఞా ప్రదర్శనలు అబ్బు రపరిచాయి. విద్యార్థుల చప్పట్లు, కేరింతల మధ్య ఉపాసన ఎంతో ఉల్లాసంగా ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శించింది. అతి చిన్న ప్రాయంలో విశిష్ట ప్రతిభ కలిగి ఎన్నోరకాల జంతువులు, స్వాతంత్ర సమరయోధుల, దేశ నాయకుల ఫోటోలను అవలీలగా గుర్తించి అనేక రకాల పజిల్స్ పూర్తి చేసింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధా ్యయుడు, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ సూపర్ కిడ్ చిన్నారి శ్రీరంగం ఉపాసన నేడు విద్యార్థిని, విద్యారు్థల సమక్షంలో ఇచ్చిన ప్రజ్ఞ ప్రదర్శన ఆద్యంతం



ఆశ్యర్యాలకు గురి చేసిందని, ఆమోఘ జ్ఞాపకశక్తి, తెలివితేటలు విద్యార్థులను అబ్బురపరిచాయని, ముందు ముందు ఇంకా ఎన్నోఅవార్డులు పొంది నేరేడుచర్ల పరిసర ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకు రావాలని అభినందించారు. క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి, కోశాధికారి ఎస్.కె.యూసుఫ్, మాజీ అద్యక్షుడు కందిబండ శ్రీనివాస్, రంగారెడ్డి, పి.వీరబాబు, ఎం.సైదులు, రషీద్‌ఖాన్, జానకిరాములు, అన్నపూర్ణ, నరసింహారావు, మాధవి, నాగమణి, అఫ్రుణ్, ఎన్‌వి.భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, బికోజి యాదగిరి, రామమూర్తి, బాలు, శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసరావు, సరస్వతి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# యువత మంచి మార్గంలో నడవాలి

**-సీఐ రఘువీర్ రెడ్డి**

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండలంలోని అనంతరం మోడల్ స్కూల్‌లో డ్రగ్స్ గంజాయిపై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగారం సీఐ ముఖ్యఅతిధిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. యువత చెడు మార్గాలను వదిలి మంచి మార్గంలో వెళ్లాలని ఆయన సూచించారు. నేటి సమాజంలో డ్రగ్స్, గంజాయి మత్తుకు బానిస అవుతున్నారని, అలాంటి వాటికి యువత దూరంగా ఉండాలని, నేటి యువత రేపటి పౌరులని ఆయన అన్నారు. మండలంలో గంజాయి, డ్రగ్స్ తరివి ుకొట్టాలని, చెడుు ాటికి



బానిస కాకుండా మంచి మార్గంలలో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సురేష్, ఆ కళాశాల ఉపాధ్యాయులు జానయ్య, సోమసుందర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# వెంకట రామాపురంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

**మేళ్లచెరువు ఆగష్టు 24 ప్రభాతవార్త**



మండలంలోని వెంకటరామాపురం గ్రామంలో పలు గ్రామాలలో శనివారం గ్రామ పంచాయితీ అధికారులు, రెవిన్యూ అధికారులు, ఇరిగేషన్ అధికారులు, ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను, ఖాళీ స్థలాలను, ప్లాట్లను, లే అవుట్లను పరిశీలించారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు స్థలాలను, లే అవుట్లను క్రమబద్ధీకరణ చేస్తామ ని తెలిపారు. ఈ కార్యక్రమాలలో మహ ్మద్ మోతిన్ బాబా, ఆకాశపు పవన్‌కుమార్, కనిశెట్టి నాగేంద్రబాబు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అవగాహన కల్పించిన డాక్టర్ స్రవంతి

**హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త**



హుజూర్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సైక్రియాటిస్ట్ డాక్టర్ స్రవంతిచే మానసిక ఒత్తిడి అంశాలు- విద్యార్థులు అను అంశంపై చర్చా కార ్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్రవంతి పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే సమస ్యలు, వాటికి పరిష్కార మార్గాలను చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జె.కృష్ణయ్య, అధ్యాపకులు జి.శ్రీను, బ్రహ్మచారి, నరసింహారావు, నాగుల్ మీరా, రమేష్, వెంకటరమణారెడ్డి, నరసి ంహారావు, రామ్మూర్తి, శోభారాణి, రంగ, తిరుమలరావు, నాగమణి మొదలగు వారు పాల్గొన్నారు.

# వెలిశాలలో ఓపెన్ స్కూల్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

మండలంలోని వెలిశాల జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహిస్తున్న ఓపన్ స్కూల్ 2024-25కు సంబంధించిన వాల్ పోస్టర్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓపెన్ స్కూల్‌లో పదవ తరగతి, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైనయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కోఆర్డినేటర్ చిల్లంశెట్టి రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## రెయిన్‌బో పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

కొండమల్లేపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి పట్టణంలోని సాగర్‌రోడ్డులో గల రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకొని కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో విద్యార్థిని, విద్యార్థులు రకరకాల వేషధారణలతో అనగా కృష్ణ, గోపికల వస్త్రధారణతో, నృత్యాలతో అందరిని అలరించడం జరిగింది. ఇందులో భాగంగా భగవద్గీతలో శ్రీకృష్ణుడు బోధించిన శ్లోకాల పోటీ నిర్వహించడం జరిగింది. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీ ఎం.ఆనంద్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మ రహస్యాన్ని, పిల్లనగ్రోవి విశిష్టతను కృష్ణుని అల్లరి చేష్టలను విద్యార్థులకు వివరించడం జరిగింది. ఆ తరువాత ఉట్లుకొట్టే సన్నివేశంతో ఈ కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఫరిహిన్ సుల్తానా, బాలయ్య, యశ్వంత్, సుష్మ, శ్రీలత, శైలజ, నాగమణి, నిరీక్షణ, కళ్యాణి, నిఖిత, రాధిక, దనమ్మ, కీర్తి చందన, ధనలక్ష్మి 2, అనంతలక్ష్మి, సుజాత, మాదవి, లలిత, శోభరాణి, సీహెచ్.శోభరాణి, దీపిక, సరస్వతి, స్వాతి, సరిత, విజయలక్ష్మి, సువర్ణ, సంధ్య, డాన్స్ మాస్టర్ చిన్న, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.






## సీజ్ చేసిన మద్యం బాటిల్స్ ధ్వంసం

మద్దిరాల, ఆగస్టు 24 (ప్రభాతవార్త):



గత ఎన్నికల సమయంలో బెల్ట్ షాపులలో అక్రమంగా నిల్వ చేసిన మద్యం బాటిళ్లను ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో సీజ్ చేసిన స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఉంచిన మద్యం బాటిళ్లను శనివారం ఎక్సైజ్ జిల్లా ఎస్పీ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ మల్లయ్య, ఎస్ఐ మెతుకు వీరన్న, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్‌యుటిఎఫ్ సభ్యత్వం నమోదు

మద్దిరాల, ఆగస్టు 24 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని చిన్ననెమిలా, ముకుందాపురం, మద్దిరాల, కుక్కడం, రెడ్డిగూడెం, గోరంట్ల, పోలుమల్ల పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను వెంటనే విడుదల చేయాలని, పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ల నియామకానికి వెంటనే విధివిధానాలు విడుదల చేసి అందుకు సంబంధించిన నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా పీఆర్సీ నివేదికను తెప్పించి వెంటనే అమలు చేయాలని కోరారు. పాఠశాల నిర్వహణకు సంబంధించిన నిధులను నేటికి విడుదల చేయలేదన్నారు. పాఠశాల నిర్వహణ ఇబ్బందిగా ఉన్నట్లుగా తెలియజేశారు. అట్టి నిధులను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ అధ్యక్షులు ఉప్పునూతల శేఖర్, ప్రధాన కార్యదర్శి ఆర్.రమేష్, సీనియర్ నాయకులు, వరికుప్పల గంగరాజు, ఉపాధ్యాయులు జి.శ్రీనివాసులు, దారాభిం, పి.అభినవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

తుంగతుర్తి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):

శ్రీ కృష్ణాష్టమి వేడుకలను వెంపటి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. చిన్నారులు చిన్ని కృష్ణులు, ముద్దులొలికే గోపికమ్మ వేషధారణలో వచ్చి అలరించారు. విద్యార్థులతో ఉట్టికొట్టించి సంస్కృతిని ప్రతిబింబించే పాటలకు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులు చక్కగా అలరించారు. తదానంతరం ఉత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి పై స్థాయికి ఎదగాలని ప్రతి పండగకు సంబంధించి కార్య క్రమాలను వాటి ప్రాముఖ్యత, ప్రాధాన్యత పిల్లలకు తెలిసేలా నిర్వహిస్తున్నామని, ఇలాంటి కార్యక్రమాల వలన పిల్లలకు మన సంస్కృతి సంప్రదాయాలు తెలుస్తాయన్నారు. విద్యార్థులకు ఆశీస్సులు అందజేసి శ్రీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, పాలకుర్తి ఎల్లయ్య, పాలకూరి జ్యోతి, మల్లెపాక రవీందర్, గుండ్ల అంజనేయులు, శ్రీరోజ రమాదేవి, అబ్బగాని మంజుల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

తిరుమలగిరి (ప్రభాతవార్త):

మండలంలోని 97 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మండల పరిషత్ కార్యాలయంలో శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలోని ఆడబిడ్డల పెండ్లికి కళ్యాణ లక్ష్మీ కింద రూ.1,00,116 అందజేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఆసరాగా ప్రతి ఆడబిడ్డకు కళ్యాణ లక్ష్మీ అందజేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జాన్ మహమ్మద్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ శాగంటి అనసూయ రాములు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు, కౌన్సిలర్ వై.నరేష్, పాలకుర్తి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్య

కొండమల్లేపల్లి, ఆగస్టు 24 (ప్రభాతవార్త):



బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా వెంకటయ్యకు నియామక పత్రంను బీజేపీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి నల్లగొండలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తనవంతుగా కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో కృష్ణాష్టమి వేడుకలు

తిరుమలగిరి (ప్రభాతవార్త):



తిరుమలగిరి పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపిక వేషధారణలో అలరించారు. చిన్నారులు శ్రీకృష్ణుని లీలలను ప్రదర్శించారు. వెన్న కోసం చిన్నారి కృష్ణులు ఉట్టి కొట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బత్తిని నగేష్, ఉపాధ్యాయులు అనిత, ఉమా ధనలక్ష్మి, సరస్వతి, ఉష, రిషిక, పాష, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బస్సు డిపో ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

తిరుమలగిరి (ప్రభాతవార్త):



తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని బస్సు డిపో సాధన కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాదులో రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి శనివారం వినతిపత్రం అందజేశారు. మంత్రి స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేస్తా అన్నారు. అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి, ఫైనాన్స్ కమిటీ మెంబర్ సంకేపల్లి సుధీర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాధన కమిటీ కన్వీనర్ కడం లింగయ్య యాదవ్, సభ్యులు చిరబోయిన హనుమంతు యాదవ్, అనంతుల శ్రీనివాస్, కట్కూరి ఉపేందర్, వేల్పుల లింగయ్య, నలుగురి రమేష్, ఎస్‌కే.యాకూబ్ పాషా, రూపని రాములు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని సందర్శించిన డీఐఓ

అడ్డగూడూరు (ప్రభాతవార్త):

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఇమ్యూనేషన్ డేటాను పరిశీలించి దవాఖానలో పలు రికార్డులను రోగులకు అందిస్తున్న సేవలు, వ్యాక్సినేషన్ తదితర వివరాలను వైద్యాధికారి ప్రవీణ్ కుమార్‌ను అడిగి తెలుసుకున్నారు. వైద్యశాఖ నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా అన్ని పారామీటర్లను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు.

## ఆల్ ఇన్ వన్ వినియోగదారులకు చాలా సౌకర్యం

మోత్కూర్ (ప్రభాతవార్త):

మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో సూపర్ మార్కెట్ స్థాపించి తక్కువ లాభంతో వినియోగదారులకు అన్ని వస్తువులు ఒకే చోట లభించడం కోసం ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ అన్నారు. శనివారం పోతాయ్ గడ్డకు ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తక్కువ లాభాలతో వినియోగదారులకు అందుబాటులో విధంగా అన్ని రకాల వస్తువులు ఒక చోట మార్కెట్‌లో లభించడం చాలా ఆనందమని, అలాంటి సూపర్ మార్కెట్‌ను మోత్కూర్‌లో స్థాపించడం ప్రజలకు, వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని ఆయన కొనియాడారు. తక్కువ లాభాపేక్షతో ఇలాంటి మార్కెట్‌ను ముందుకు తీసుకురావడం ఆనందకరమణి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు పైల సోమిరెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రముఖ వ్యాపారవేత్తలు సోమనర్సయ్య, బుస శ్రీను, ఆల్ ఇన్ వన్ ప్రొప్రైటర్లు అల్లాడి వెంకటేశం, అల్లాడి సోమేశు, సోమ హరికృష్ణ, సోమ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

మోటకొండూర్,(ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం 2 లక్షలలోపు ఋణమాఫీ అమలులో విఫలమైందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పాడని నిరసిస్తూ కేసు నమోదు చేయాలని కోరుతూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై పాండుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, మాజీ ఎంపీటీసీ పన్నాల అంజిరెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి.బురాన్, బీఆర్ఎస్ మండల నాయకులు సిరబోయిన నర్సింగ్ యాదవ్, బోట్ల శ్రీనివాస్, దడిగ మధు, యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, బోట్ల ప్రశాంత్, వంగపల్లి నరేష్, కస్పరాజు, భువనగిరి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 12 అడుగుల ఏకశిలా శ్రీ ఆంజనేయ విగ్రహ ప్రతిష్టాపన

-ప్రత్యేక పూజలు నిర్వహించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని అంజనాద్రి నగర్‌లో శనివారం శ్రీ ఆంజనేయ విగ్రహం వేద పండితులచే ప్రతిష్టాపన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున భక్తులు ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రతిష్టాపురంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మికతను అందరూ అలవర్చుకోవాలని కోరారు. ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. దేవాలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# షాదీముబారక్ చెక్కు పంపిణీ చేసిన ప్రభుత్వ బీర్ల అయిలయ్య

రాజాపేట, (ప్రభాతవార్త :

ఆలేరులో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యుడు బీర్ల అయిలయ్య శనివారం క్యాంపు కార్యాలయంలో రాజాపేట మండలం సీఎంఆర్ఎఫ్, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ై సలీం, రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల మహేందర్‌గౌడ్, పాముకుంట మండల కాంగ్రెస్ నాయకుడు రంగ నరేష్‌గౌడ్, జిల్లా మండల నియోజకవర్గ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు. రిలీఫ్ ఫండ్ కళ్యాణలక్ష్మి పంపిణీ కార్యక్రమంలో దూది వెంకటాపురం, గ్రామశాఖ అధ్యక్షుడు వగల భిక్షపతి, ఉపాధ్యక్షుడు బయన్న యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గొడిశెల నగేష్, కార్యకర్తలు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

హాలియా, (ప్రభాతవార్త. అగస్టు 24:



హాలియా మున్సిపాలిటీలోని టైం పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను శనివారంన ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, కృష్ణుడు, రాదా, గోపికల వేషాదారణలో పలువురిని అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్లు మందా నరేందర్‌రెడ్డి, శ్వేతా, ఉపాద్యాయులు, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో డ్రైనేజ లీకేజీని రిపేర్ చేయించిన పులిచంద్రమౌళి

రాజాపేట, (ప్రభాతవార్త :



రాజాపేట మండలం నమిలమధిర గ్రామం పూలోనిబాయి వద్ద డ్రైనేజీ లీకేజిని గ్రామానికి చెందిన సేవలో ముందుండే పులి చంద్రమౌళి సొంత ఖర్చులతో రిపేర్ చేయించారు. శనివారం ఈ సందర్భంగా ఆయన వివరాలు చెప్పారు. నెమల గ్రామం నుంచి పూలోనిభాయి గ్రామానికి వెళ్ళే దారిలో డ్రైనేజీ లీకేజీ కావడంతో స్పందించి అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేసి రిపేర్ చేయించి సమస్య పరిష్కారం చేసినట్లు చెప్పారు. చిన్న సమస్య అయినప్పటికి డ్రైనేజీ లీకేజీ వల్ల వాతావరణ కాలుష్యం, దుర్గంధం, పరిసరాల పరిశుభ్రంగా కావడంతో పాటు ప్రజలు అనారోగ్యం భారిన పడే పరిస్థితులు ఏర్పడతాయని ఉద్దేశ్యంతో తాను స్పందించి కార్యక్రమానికి పూనుకున్నట్లు చంద్రమౌళి చెప్పారు. చంద్రమౌళి స్పందించి పట్ల గ్రామస్తులు, అన్ని పార్టీల నాయకులు అభినందించారు.

# జాగృతి కళాశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

భువనగిరి రూరల్,(ప్రభాతవార్త:




పట్టణంలోని జాగృతి డిగ్రీ కళాశాల ఆవరణలో 2021-2024 బ్యాచ్ విద్యార్థులు డిగ్రీ పాసైన సందర్భంగా గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సులర్ సిహెచ్.గోపాల్ రెడ్డి, టీకేఆర్ కళాశాల డైరెక్టర్ జే.వరప్రసాద్ రెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సూర్యానారాయణరెడ్డి మాట్లాడుతూ.. 2003-04 సంవత్సరం ప్రారంభించబడ్డ జాగృతి డిగ్రీ కళాశాల అంచలంచలుగా ఎదిగిన క్రమాన్ని వివరించారు. డిగ్రీ కళాశాలల నిర్వహణలోనే జిల్లాస్థాయిలో ప్రథమంగా గ్రాడ్యుయేషన్ డేను నిర్వహిస్తున్నందుకు గర్వంగా ఉందని తెలిపారు. అనంతరం ముఖ్యఅతిధిగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సర్ సిహెచ్.గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా డిగ్రీ పాసైన విద్యార్థులకు మరింత బాధ్యత పెరిగిందని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులకు మెడల్‌తో పాటు పాస్ సర్టిఫికెట్ అందించారు. కార్యక్రమ ప్రారంభంలో చిన్నారి విద్యార్థులు చేసిన స్వాగత నృత్యం అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ.మణిపాల్ రెడ్డి, అకాడమీ కోఆర్డినేటర్ సిహెచ్.నవీన్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ మండల అధ్యక్షునిగా జానకీరామచారి

చిలుకూరు, ఆగష్టు 24 (ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ చిలుకూరు మండల అధ్యక్షునిగా జానకీరామచారి బెతవోలు గ్రామానికి చెందిన అక్కినపల్లి జానకీరామచారి బిఆర్ఎసహ మండల ప్రదాన కార్యదర్శిగా చిలుకూరు గ్రామానికి చెందిన అంబాల రాంబాబులు మాజీ ఎమ్మెల్యే బొల్లం మలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయిలో జరిగిన సమావేశంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు,ఈ సందర్భంగా వారు మాటా ్లడుతూ చిలుకూరు మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చెస్తామన్నారు. తమ నియామాకానికి సహకరించిన బొల్లం మల్లయ్య యాదవ్ మరియు మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుర్ర అచ్చయ్య, తాళూరి శ్రీనివాస్, కస్తూరి నర్సయ్య, నాగరాజు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సంస్కృతిపై అవగాహన కల్పించాలి

హాలియా, (ప్రభాతవార్త. అగస్టు 24:




పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు సంస్కృతిపై, సంప్రదాయాలపై అవగాహన కల్పించాలని హాలియాలోని న్యూకిడ్స్ పాఠశాల డైరెక్టర్ మనాది రవీందర్ అన్నారు. శనివారం పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, రాదా వేషాదారణలో అందరిని అలరించారు. అదే విధంగా వేల్ బేబీ షో, ఉట్టి కొట్టే కార్య క్రమాన్ని నిర్వహించారు. అనంతరం కృష్ణాష్టమి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రదానో పాద్యాయులు మనాది శ్రీలత, ఉపాద్యాయులు శ్రవణ్, రమేష్, సుజాత, శైలజ, మాదవి, సల్మా, తస్లీమ్, మానస, అంజలి, విద్యార్థులు, వారి తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ టీయుటీఎస్ కృషి వలనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు

**గుండాల ప్రభాతవార్త:** పిఆర్‌టీయు యుటిఎస్ కృషి వాళ్ళనే ఇఈవల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులు లభించాయని పిఆర్‌టీ యుటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మారం వెంకటయ్య అన్నారు. పిఆర్‌టియుటిఎస్ గుండాల మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు ఎప్పటి నుండో ఎదురు చూస్తున్న బదిలీలు, పదోన్నతులు ప్రక్రియ ముగిసిందని, ఇక ఉద్యోగ ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలు, పిఆర్‌సిని విడుదల చేయాలని, మానిఫెస్టోలో ప్రకటించిన సిపిఎస్‌ను రద్దు చేయాలని, ప్రభుత్వం దృష్టి పెట్టాలని, పెండింగ్ బిల్లులన్ని త్వరలోనే క్లియర్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని హెల్త్ కార్డులు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియుటిఎస్ గుండాల మండల అధ్యక్షులు జంపాల రాజు, ప్రధాన కార్యదర్శి గొడుగు బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు పురుగుల రాములు, జిల్లా కార్యదర్శులు గవ్వల అమరేందర్, కూరెల్ల ఎల్లయ్య, మండల కార్యదర్శి కూరెల్ల రవి, క్రియాశీల సభ్యులు మందుల కృష్ణయ్య, కొండబోయిన శ్రీను, గవ్వలమల్లేష్, ఇట్టబోయిన నరేష్, నిజాం, రాఘవేందర్, సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన

త్రిపురారం,24ఆగష్టు,ప్రభాతవార్త:

నేరుగా విత్తే వరిసాగులో విత్తనం చల్లడం నుండి పొలం కోసేవరకు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించి తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఫల సాయం పొందవచ్చని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ,అటారి జోన్ 10 డాక్టర్ షేక్ ఎన్ మీరా అన్నారు. స్థానిక కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఎస్‌బిఐ సౌజన్యంతో నేరుగా విత్తే వరి సాగు పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్బంగా ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం సహాయ సంచాలకులు , విస్తరణ విభాగం డాక్టర్ స్వర్ణ లతా దేవితో కలిసి ఆయన మాట్లాడుతూ రైతులకు నేరుగా విత్తే వరి సాగులో డ్రమ్ సీడర్‌తో వెదజల్లడం మొదలుకొని కలుపు మొక్కల నివారణ,వాడవలసిన మందులు, వచ్చే పోషక లోపాలు,నివారణ, అనువైన రకాలు,విత్తేందుకు అనువైన సమయం తదితర అంశాలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం విశ్వ విద్యాలయం స్థానిక కెవికె నూతనంగా అందించిన ట్రాక్టర్ సహాయంతో డ్రమ్ సీడర్‌తో నేరుగా వెదజల్లే పద్ధతలిపై క్షేత్ర స్థాయి ప్రదర్వన నిర్వహించి అందుకు అవసరమైన సలహాలు సూచనలు రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్.మహేంద్రకుమర్, కెవికె కార్యక్రమాల సమన్వకర్త డాక్టర్ ఎస్.శ్రీనివాస్‌రావు, త్రిపురారం ఎస్‌బిఐ మేనేజర్ హరిప్రసాద్, ప్రాణాధార సంస్థ ప్రతినిధి పుండరీక్షుడు,కల్టివేట్ సంస్థ ప్రతినిధి కృషివాస్, ఏఆర్‌ఎస్ అధిపతి డాక్టర్ ఎన్.లింగయ్య, శాస్త్రవేత్తలు డాక్టర్ కె.చంద్రశేఖర్, రాములమ్మ,పల్లవి,తదితరులు ఉన్నారు.



# పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి ఒక వరం

మద్దిరాల, ఆగష్టు 24 ప్రభాతవార్త:



తెలంగాణ పేదింటి ఆడపడుచులకు కల్యాణ లక్ష్మి ఒక వరం లాంటిదని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని తహాసీల్దార్ కార్యాలయంలో 49మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అమిన్‌సింగ్, ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి, మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల భిక్షపతి, చామకూరి శ్రీనవాస్, పాలబిందెల శ్రీనివాస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి

**-గురుకుల ప్రిన్సిపల్ తీరుపై అగ్రహం..నాసిరకం కూరగాయలతో భోజనం**

**-గిరిజన సంక్షేమశాఖ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శరత్**

మిర్యాలగూడ, అగష్టు 24 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధించిందని అందులో భాగంగానే నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం అవంతీపురం గిరిజనగురుకుల బాలుర పాఠశాలలో అకస్మిక తనిఖీ చేపట్టగా, మెనూ పాటించని విషయం గుర్తించి వార్నింగ్ ఇచ్చినట్లు గిరిజన సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీశరత్ అన్నారు. శనివారం పాఠశాలలో తనిఖీ చేపట్టి విద్యార్థుతో చర్చించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డైనింగ్‌హాల్, నిత్యావసర సరుకులస్టోర్‌రూమ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తక్కువ ధరకు వచ్చే నాసిరకం కూరగాయలను వాడుతున్నారని, తక్షణమే టెండర్లు వేసికాంట్రాక్టర్‌పై జేసికి రిపోర్ట్ చేసి మెనూ అమలు తీరును మార్చాలని అదేశించారు. పాఠశాలలో ఏడుగురు ఉపాధ్యాయులు సెలవులో ఉన్నారని, సెలవుపెట్టినటీచర్ల స్థానంలో క్లాసులను నడిపించేందుకు ఇతర టీచర్లను కేటాయించకపోవడంపై ప్రిన్సిపల్ అజయ్‌కుమార్‌పై అగ్రహం వ్యక్తం చేశారు. మెనూ, ఇతర విషయాల్లోగిరిజన గురుకుల పాఠశాల నిర్వహణ తీరు మారకపోతే బాధ్యులైన అందర్నీ సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత్‌కు ప్రతి ఒక్కరూ కృషి చేయాలనికోరారు. అయన వెంట అర్‌సివో అగస్టీన్‌లున్నారు.





# బిఆర్ఎస్ నేత జిట్టాను పరమార్శించిన మాజీ మంత్రి కేటీఆర్

బీబీనగర్, ఆగష్టు 24 ప్రభాతవార్త





అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ ఉద్యమ కారుడు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలక్రిష్ణారెడ్డిని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మాజీ మంత్రి కేటిఆర్ శనివారం పరమార్శించారు. ఆయనకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అదే విధంగా జిట్టా కటుంబ సభ్యులతో కేటిఆర్ మాట్లాడి వారికి మనోధైర్యం కల్పించారు. జిట్టా కోలుకుంటారని వైద్యులు చెప్పినట్లు కుటుంబ సభ్యులకు కేసిఆర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

# పటిష్టమైన రెవెన్యూ చట్టాన్ని తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

భువనగిరి ప్రభాతవార్త:

రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి ప్రజలకు మేలు చేసే మంచి రెవెన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమని శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్(తీన్మార్ మల్లన్న) అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ హక్కుల రికార్డు బిల్లు 2024 ముసాయిదాపై రైతులు, అడ్వకేట్లు, వివిధ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, రిటైర్డ్ రెవెన్యూ ఉద్యోగులతో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేసి మంచి రెవెన్యూ విధానం తేవడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇది గొప్ప నిర్ణయమని, నేడు మీరు అందించే సూచనలు ప్రభుత్వానికి చేరవేస్తామన్నారు. హక్కుల రికార్డు బిల్లు -2024 ప్రజల అభిప్రాయాలను సేకరించి, చట్ట రూపంలో అమలు చేసే ప్రక్రియ గొప్పదని అన్నారు. ఇది ప్రజల ఓటు రూపంలో జరుగుతున్న అభిప్రాయమని, ప్రజలు రెవెన్యూ వ్యవస్థపై తమ అభిప్రాయం తెలియజేస్తున్నారన్నారు. ధరణిపై రకరకాల సమస్యలు ఉన్నాయని, ధరణి ద్వారా రెవెన్యూ వ్యవస్థ చిన్నా భిన్నమైందని, దీనిని సరిచేయాలని, ఎక్కువ నష్టం కలగకుండా అందరికీ న్యాయం చేయాలనేదే ప్రభుత్వ నిర్ణయమని, ప్రజల అభిప్రాయాలను చట్ట రూపంలో మార్చాలనేది ప్రభుత్వం ఆలోచన అని, ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు. స్విట్జర్లాండ్ దేశంలో ప్రజలు ఒకప్పుకుంటేనే చట్టం అవుతుందని, ప్రజలు కోరుకున్న చట్టాలు వస్తేనే మంచిదని, ఇలాంటి సమావేశాల వలన పరిష్కారాలు లభిస్తే విజయవంతమైనట్లేనని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే మాట్లాడుతూ.. దేశంలో భూమి అంటే ఒక ఎమోషనల్ బంధమని, అలాంటి భూమి విషయంలో రైతులకు ఇబ్బందులు కలుగకుండా, వారికి మేలు




జరిగేలా కొత్త రెవెన్యూ యాక్ట్‌పై మీరు అందించే సూచనలు, సలహాలను ప్రభుత్వానికి పంపిస్తామని, ఇంకా మెరుగైన పద్ధతులలో యాక్ట్ రావడం జరుగుతుందన్నారు. తహసిల్దార్ నుండి జిల్లా కలెక్టర్ వరకు అప్పీల్ వ్యవస్థ ఉండాలని, చిన్న సమస్యలకు కూడా హైదరాబాద్ సీసీఎల్‌ఏ కార్యాలయం వెళ్లకుండా ఇక్కడే పరిష్కరించబడాలని, రిటైర్డ్ ఎమ్మార్వో ఉదయ్ కుమార్ అన్నారు. దున్నేవాడిదే భూమి, రక్షిత కౌలుదార్ చట్టం, సీలింగ్ యాక్ట్ తదితర చట్టాలు గతంలో వచ్చాయని, 1989 తరువాత ఫోటో, ఐడి, పాస్‌బుక్, సాదా బైనామాను రెగ్యులర్ చేసే విధానాలు, 2020లో ధరణి వచ్చిందని, ధరణి వచ్చిన తర్వాత గ్రామాలలో గ్రామసభలు జరగలేదని, తద్వారా అనేక అవకతవకలు జరిగాయని, ధరణిలో రూల్స్ అమలు చేయబడలేదని, కలెక్టర్ మీద, ఆన్లైన్ మీద ఆధారపడడం జరుగుతుందన్నారు. ధరణిలోని లోపాల సవరణకు కొత్త యాక్ట్‌లో రూల్స్ ఫ్రేమ్ చేస్తే బాగుంటుందని, ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని, 2018 రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, ధరణి తిరిగి పొందవచ్చునని, కొత్త యాక్ట్‌లో రిజిస్ట్రేషన్‌కు ముందే అబ్జెక్షన్‌లు పరిష్కరించాలని, అంతే కానీ రిజిస్ట్రేషన్ తరువాత పాస్ బుక్ ఇవ్వడం కుదరదంటే రైతులకు చాలా ఇబ్బందులు కలుగుతాయని అన్నారు. రెవెన్యూ అధికారులు తప్పు చేస్తే శిక్షలుండాలని, అలాగే కొత్త యాక్ట్ అమలుకు అదనపు సిబ్బందిని నియమించి, వారికి కొత్త యాక్ట్‌పై ట్రైనింగ్ ఇవ్వాలని, రూల్స్ పొందుపరచి పబ్లిక్ డోమెయిన్‌లో పెట్టాలని, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ సురేష్ పొద్దారి అభిప్రాయం వ్యక్తం చేశారు. రైతుల మేలు కోసం వచ్చే చట్టాలు క్రింది నుండి, ప్రజల నుండి రావాలని, ప్రజలకనుగుణంగా చట్టాలు తీసుకురావాలని అభిప్రాయ సేకరణలో పాల్గొన్న మేధావులు రైతు సంఘాల ప్రతినిధులు రిటైర్డ్ అధికారులు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెం షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు అమరేందర్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అలరించిన కళా, నృత్య ప్రదర్శనలు

హుజూర్‌నగర్‌టౌన్ ఆగష్టు 24 ప్రభాతవార్త





హుజూర్‌నగర్ పట్టణంలో సాయిబాబా కళా ్యణ మండపం నందు రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఆధ ్వర్యంలో మొదటిరోజైన శనివారం నిర్వహించిన కళ, నృత్య ప్రదర ్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమ ంలోభాగంగా సత్యహరిశ ్చం ద్ర కాటిసీను, మోహినీ భస్మాసుర నృత్యనాటిక, వెంపటి కళాకారులు ప్రదర్శించిన చిం తల భజన, లంబాడీ డ్యాన్స్ వంటి వాటిని తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు కళాకారులు హాజరై ఈ కళలను ప్రదర్శించి ఆహుతులను మెప్పించారు. ఈ కార్య క్రమాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ సంపత్‌రెడ్డి ప్రారంభించగా కార్యక్రమంలో జానపద కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి చెంచు లింగన్న, జిల్లా అధ్యక్షులు గుండ్ల ఆంజనేయులు, కార్యదర్శి వీరునాయుడు, ఉత్స వాల నిర్వాహకులు దొంతగాని సత్యనారాయణ, కళాకారులు జొన్నలగడ్డ గోవిందు, ఎం.దామోదరాచార్యులు, కంబాల శ్రీనివాస్, కొట్టు బాబు, డ్యాన్స్ మాస్టర్లు వీరబాబు, నాంజి, ఇట్టిమళ్ల వినోద్, భద్రాచలం, మణిదీప్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# సన్నాయిల వీరయ్య మృతి పట్ల

## సంతాపం వ్యక్తం చేసినతూముల సురేష్‌రావు

పెన్‌పహాడ్,24ఆగష్టు,ప్రభాతవార్త:



అనారోగ్య కారణంతో శనివారం ఆకస్మాత్తుగా మృతి చెందిన మండల కేంద్రానికి చెందిన సన్నాయిల వీరయ్య పార్థీవ దేహాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తూముల సురేష్‌రావు సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసూనత సంతాపం వ్యక్తం చేశారు. నివాళులర్పించినవారిలో స్థానిక కాంగ్రెస్‌పార్టీ నాయకులు ఒగ్గు రవి, ఒగ్గు సైదులు,ఒగ్గు శ్రీకాంత్, కోట సైదులు, పేరూరి వెంకటేష్,తదితరులు ఉన్నారు.

# ఎట్టకేలకు వ్యవసాయ శాఖకు మోక్షం

**- వ్యవసాయాధికారిగా శశాంక్**

**- రెండు సంవత్సరాలుగా ఇంఛార్జ్ అధికారే దిక్కు**

**- అధికారి నియామకంతో పరిపాలన సులభం**

చింతలపాలెం ఆగష్టు 24 ప్రభాతవార్త

ఎట్టకేలకు మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయానికి అధికారి మోక్షం కలిగింది. శుక్రవారం మండల వ్యవసాయ అధికారిగా శశాంక్ బాధ్యతలు చేపట్టారు.ఇతను సంగారెడ్డిలోని వ్యవసాయ శిక్షణ కేంద్రంలో పనిచేసి బదిలీలో భాగంగా చింతలపాలెం మండలానికి వ్యవసాయాధికారిగా వచ్చారు. 2022 జనవరి 10వతేది నుండి ఇప్పటి వరకు వ్యవసాయ అధికారిగా మేళ్లచెరువు మండలానికి చెందిన శ్రీనివాస్‌గౌడ్ బాధ ్యతలు చేపట్టి విధులు నిర్వహించారు. రెండు మండ లాలకుఒకే అధికారి కావడంతో మండలంలోని రైతులకు సర్వీస్ అందించడంలో కొంతమేర ఇబ్బ ందులు జరిగాయనడంలో స ందేహం లేదు.



# కల్లూరు మండలంలో ఉద్ధృతంగా వ్యాప్తి చెందుతున్న విషజ్వరాలు

కల్లూరు, ఆగస్టు 24, ప్రభాతవార్త



కల్లూరు మండలంలో విషజ్వరాలు ఉధృతంగా వ్యాపిస్తున్నాయి. ప్రతి ఇంట్లోనూ ఇద్దరు లేదా ముగ్గురు జ్వరాల బారిన పడి మూలుగుతున్నారు. వైరల్ టైఫాయిడ్, డెంగ్యూ లక్షణాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. వైరల్ ఫీవర్ వచ్చిన వారు కీళ్ళ నొప్పులు, ఒంటి నొప్పులతో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు మొదలైన నాటినుండి కనీసం బ్లీచింగ్ గాని, ఫాగింగ్ గాని ఇప్పటి వరకు చేయని గ్రామపంచాయితీలు ఉన్నాయని, గ్రామ పంచాయితీ సిబ్బంది గాని, స్పెషలాఫసీర్ గారి ప్రజలు అడిగిన, నిధుల కొరతతతో ఏమీ చేయలేకపోతున్నామని తప్పించుకుని తిరుగుతున్నారు. పల్లెలలో, వాడలలో, మురిక నీరు తొలగించక, డ్రైనేజీలలో పూడిక తీయక, దోమలు చేరి చిన్న పెద్ద తేడా లేకుండా అందరికీ విషజ్వరాలతో ప్రభుత్వ,ప్రైవేటు దవఖానాలు నిండిపోయి వ్యవసాయ పని రోజులు కావడంతో ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు. విష జ్వరాలతో ప్రభుత్వ ఆసుపత్రులకు వెళితే సుమారు వారం రోజులు పడుతుంది. తగ్గడానికి ప్రైవేట్ హాస్పటల్‌కు వెళితే ఆర్థికంగా అప్పుల పాలవడం, కనీసం ఇల్లు వెళ్ళే పరిస్థితి లేక ఇబ్బందులకు గురవుతున్నారు. మండలంలో ప్రతి గ్రామంలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయమై కల్లూరు ఎంపిడిఓ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా ఈ సంవత్స రం వర్షాలు ఎక్కుగా ఉన్న కారణంగా, విష జ్వరాలు ఉన్న మాట వాస్తవమేనని, గ్రామ సెక్రటరీలకు సమాచారం అందించామని, గ్రామాల్లో బ్లీచింగ్ పారిశుద్ధ్య పనులు చురుకుగా సాగించాలని, ప్రతి గ్రామపంచాయితీ హెల్త్ క్యాంపులు నిర్వహించాలని ఆరోగ్య శాఖకు తెలియజేయడం జరిగిందని వివరణ ఇచ్చారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

## ఎస్ఐ వీరశేఖర్

త్రిపురారం,24ఆగష్టు,ప్రభాతవార్త:

శాంతి భద్రతల పరిరక్షణలో అహర్నిశలు శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలనివారి విధులకు ఆటకం కలిగిస్తే చర్యలు తప్పవని ఎస్ఐ కైగూరి వీర శేఖర్ అన్నారు. శనివారం స్థానికంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పోలీసుల విధినిర్వహణలో భాగంగ వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, ఈ నెల22న సాయంత్రం త్రిపురారం బాబుసాయిపేట రహదారిలో రంగా ఫుడ్స్ సమీపంలో ద్విచక్రవాహనంపై మిర్యాలగూడ బండలం చిల్లాపురం గ్రామానికి చెందిన మణికంఠ జనార్ధన్ తన తల్లి వెంకటమ్మ(సైదమ్మ),మరో వ్యక్తితో కలిసి వస్తుండగా, మద్యం సేవించారని అనుమానంతో డ్రంక్‌అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించే ప్రయత్నం చేస్తుండగా, వారికి సహకరించకపోగా,తాగిన మత్తులో పోలీసులతో గొడవపడి అసభ్యకరంగా ధూషించడమే కాకుండా విధులకు ఆటంకం కలిగించారని అన్నారు. హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి శనివారం మణికంఠ జనార్ధన్ వెంకటమ్మలను అదుపులోకి తీసుకుని మిర్యాలగూడ రెండవ అదనపు ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వద్ద హాజరు పరచగా, వారిని జిల్లా కేంద్రంలోని కారాగారానికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# గంగారంలో బిఫార్మసీ కాలేజ్

సత్తుపల్లి, ఆగస్టు 24, ప్రభాతవార్త:

సత్తుపల్లి మండలం, బి గంగారంలో సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టు వారి సంయుక్త ఆధ్వర్యంలో నూతనంగా బిఫార్మసీ కళాశాల ఏర్పాటుకు శుక్రవారం హెటిరోడ్రగ్ అధినేత,

ప్రముఖ పారిశ్రామికవేత్త, సాయి స్ఫూర్తిం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్, రాజ్య సభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, సతీమణి కళావతిల చేతుల మీదుగా భూమి పూజ చేయడం జరిగింది. సాయి స్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రూ. 9 కోట్ల అంచనా వ్యయంతో నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. హెటిరో ఇనిస్టట్యూట్ ఆఫ్ ఫార్మాషూటికల్ సైన్సెస్ (బి ఫార్మసీ) కళాశాలకు ఇప్పటికే అనుమతి వచ్చింది. ఈ కళాశాలలో నాలుగు సంవత్స రాలు ఈ కోర్సు ను విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థినీ, విద్యార్థులకు ఉద్యోగకల్పన చేయడానికి హెటిరో గ్రూఫ్ ఆఫ్ కంపెనీ సంస్థలు ఎప్పుడూ సిద్దంగా ఉంటాయని పార్థసారథిరెడ్డి చెప్పారు.ఐకళాశాల విద్యార్థినీ, విద్యార్థులు, ఫ్యాకల్టీ మెంబర్స్ పాల్గొన్నారు.

# ఓపెన్ స్కూల్ పోస్టర్ అవిష్కరణ



తిరుమలగిరి సాగర్, అగస్టు 24, ప్రభాతవార్త:

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ దూర విద్య ద్వారా 2024- 25 సంవత్స రానికి గాను పదో తరగతి, ఇంటర్మీడియెట్ కోర్సుల్లో చేరేందుకు తిరుమలగిరి (సాగర్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్టడీ సెంటర్‌లో అడ్మిషన్లు ప్రారంభించడం జరిగిందని పాఠశాల జీహెచ్ఎం, స్టడీ సెంటర్ కో అర్డినేటర్ కె. శ్రీనివాస్ తెలిపారు. శనివారం పాఠశాల అవరణలో తెలంగాణ ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ చదువు మధ్యలో మానేసిన వారికి దూర విద్య ద్వారా పదో తరగతి చదువుకునేందుకు ఇది మంచి అవకాశమని, విద్యార్థులందరూ స్టడీ సెంటర్‌లో చేరాలన్నారు. అదేవిధంగా పదో తరగతి పాస్ అయిన విద్యార్థులు ఇంటర్మీడియెట్ కోర్సు లో చేరవచ్చన్నారు. తక్కువ ఫీజుతో చదువుకొని విద్యావంతులు కావాలనేదే ఓపెన్ స్కూల్ అకాంక్షాన్ని తెలిపారు. చదువు మధ్యలో మానేసిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు పాఠశాల ఉపాధ్యాయుడు, స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో అర్డినేటర్ జార్జిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతయ్య, సరోజిని, జార్జి, వినయ్‌కుమార్, భాను, లక్ష్మిరాం, రాములు, గౌసియా, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

# తమ్మిలేరు బ్రిడ్జిపై ధర్నా చేసిన బీజేపీ నాయకులు

సత్తుపల్లి, ఆగస్టు 13, ప్రభాతవార్త:

సత్తుపల్లి టూ రాజమండ్రి వైపుకు వెళ్లే ప్రధాన జాతీయ రహదారిపై ఉన్న తమ్మిలేరు బ్రిడ్జిపై ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతినడంతో వాహన రాక పోకలకు చాలా ఇబ్బందిగా ఉందని, ఇట్టి బ్రిడ్జిని వెంటనే మరమ్మతులు చేయాలని బీజేపీ పార్టీ నాయకులు మంగళారం ఆందోళన చేపట్టారు. సత్తుపల్లి పట్టణ శివారులోని జేవీఆర్ పార్కు సమీపంలో పూర్వం నిర్మించిన ఈ తమ్మిలేరువాగుపై నిర్మించిన ఈ బ్రిడ్జి దెబ్బతినడం వల్ల

వాహనదారులు భయం గుప్పెట్లో ర హదారులు కొనసాగిస్తున్నారని, ఈ బ్రిడ్జి స్థానంలో కొత్త బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని బ్రిడ్జి వద్ద బీజేపీ మండల, పట్టణ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, ఆచంట నాగస్వామిల ఆధ్వర్యంలో మంగళవారం బ్రిడ్జి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అదే విధంగా ఇదే ఊరి బయట ఉన్న ఫ్లైఓవర్ బ్రిడ్జిపై కూడా పెచ్చికలు ఊడి బ్రిడ్జి దెబ్బతిందని, దీంతో పాటు సింగరేణి జేవీఆర్ఓసీ వద్ద, ఎన్టీఆర్ కెనాల్ వద్ద నిర్మించిన బ్రిడ్జి కూడా దెబ్బతిందని, ఈ దెబ్బతిన్న బ్రిడ్జిలన్నీ ప్రధాన రహదారిపై ఉండటం వల్ల వాహనదారులు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,వెంటనే జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని అధికారులచే మరమ్మతుల పనులు చేయించాలని ఈ సందర్భంగా బీజేపీ నాయకులు శ్రీనివాస్, నాగస్వామిలు కోరారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు సిహెచ్.వసంతరావు, శివ యాదవ్, విజయ్, శేషగిరిరావు, నర్సింహమూర్తి, నాగరాజు పాల్గొన్నారు.